RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:77 THURSDAY ,AUGUST 27,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :77 గురువారం, ఆగష్టు 27, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కీలక ఖనిజాల వైపు సింగరేణి పరుగులు



**నైనీ స్ఫూర్తితో దేవదుర్గపై ఫోకస్. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 26: కర్ణాటకలోని దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ బ్లాక్‌లో అన్వేషణ పనులను వేగవంతం చేయాలని సింగరేణి అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో సింగరేణి నూతన ప్రాజెక్టులు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై సంస్థ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కర్ణాటకలో సింగరేణి దక్కించుకున్న దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్‌పై ప్రత్యేకంగా చర్చించారు. సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమలరావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్‌పై క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా అధ్యయనం చేసేందుకు గురువారం సింగరేణి ఉన్నతాధికారులతో కలిసి దేవదుర్గ బ్లాక్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. మిగతా2లో

## ఏఐతో మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉంది



- ఏఐ పట్ల ప్రభుత్వాలు అప్రమత్తం కావాలన్న బిల్ గేట్స్
- కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని అంచనా
- ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన

తెలంగాణ పత్రిక : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురా కపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిం చారు. గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు మిగతా2లో

## తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకం..



### ఉచితంగా పంపిణీ..వెంటనే దరఖాస్తు చేసుకోండి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలోని మహిళలకు గుడ్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. అదే ఇంది రమ్మ కుట్టు మిషన్ పథకం. ఈ పథ కం ద్వారా మహిళలు ఉచితంగా కు ట్టు మిషన్లను పొందవచ్చు. కుట్టు మిషన్లపై ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ అందిస్తోంది తెలంగాణ ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళల కోసం మరో కొత్త స్కీమ్ ప్రకటించింది. అదే ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం. ఈ పథకం ద్వారా మహిళలు ఉచితంగా కుట్టు మిషన్ పొందవచ్చు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు, మహిళా సాధి కారితను పెంపొందించేందుకు ప్రభు త్వం ఈ నిర్ణయం తీసుకుంది. బీసీ సామాజికవర్గానికి చెందిన మహిళ లకు ఈ పథకం వర్తిస్తుంది. 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అందిం చనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరు ద్యోగ బీసీ మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి మిగతా2లో

## ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు..

### కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు

మరో 20 మందికి తీవ్ర గాయాలు.. కొందరి పరిస్థితి విషమం

హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తుండగా ఘటన





### స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి
- హైదరాబాద్-విజయవాడ హైవేపై కంటైనర్‌ను ఢీకొట్టిన బస్సు 2
- ప్రమాదంలో ఐదుగురు మహిళలతో సహా ఆరుగురు మృతి
- హైదరాబాద్ నుంచి ఏలూరు వెళుతుండగా తెల్లవారుజామున ఘటన



### కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే

## రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందన్న హరీశ్
- పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ
- లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని మండిపాటు

తెలంగాణ పత్రిక :నాడు కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమ కేంద్రంగా సాగితే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన భూముల వ్యాపారం కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శించారు. 2లో



## మా బిడ్డ మాటలతో మాకేంటి సంబంధం..

### సుస్మిత కామెంట్స్‌పై కొండా మురళి సంచలన వ్యాఖ్యలు...

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణ యం కోసం ఉత్కంఠ కొనసాగుతున్న వేళ కీల క పరిణామం చోటుచేసుకుంది. ప్రజాభవ న్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కొండా మురళి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశ మయ్యారు. భేటీ అనంతరం కొండా మురళి మాట్లాడుతూ క్రమశిక్షణ కమిటీ 2లో



## ఇందిరమ్మ ఇళ్లకు లక్కీడ్రా..

- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కు లక్కీ డ్రా
- ఆగస్టు 28 నుంచి 31 వరకు ఫ్లాట్ల కేటాయింపు
- మొత్తం 40,900 మందిని అర్హులుగా గుర్తించిన ప్రభుత్వం

తెలంగాణ పత్రిక : హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 28 నుంచి 31 వరకు మిగతా2లో

## వంట నూనెపై కొత్త నిబంధనలు..



**ఇకపై అలా విక్రయిస్తే రూ.10 లక్షల జరిమానా, జైలు శిక్ష!**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: నిబంధనలను ఉల్లంఘించి అసురక్షిత ఆహారం విక్రయించడం, కల్తీ పదార్థాలు కలిగి ఉండటం లేదా సరైన లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం వంటి వాటికి 9లో

## లక్షలు కాదు కోట్ల కిలోలు 24 గంటల్లో భారతీయులు ఎంత చక్కెర తింటారో తెలిస్తే బిత్తరపోవాల్సిందే...



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఉదయం లేవగానే వేడివేడి టీ నుంచి రాత్రి పడుకునే ముందు తినే స్వీట్ వరకు.. చక్కెర లేని రోజును భారతీయులు ఊహించలేరు. పండుగలు, సంబరాలు మాత్రమే కాదు, మన దైనందిన జీవితంలో స్వీట్ అనేది ఒక అంతర్భాగంగా మారిపోయింది. అయితే 8లో

## నేపాల్ వరదల్లో ప్రళయం 105 మంది భారతీయులు గల్లంతు

2

ఈ విపత్తులో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందగా, పెద్ద సంఖ్యలో ప్రజలు, రక్షణ సిబ్బంది గల్లంతయ్యారు.

## ఢిల్లీని షేక్ చేస్తున్న ఉల్లి..

### వారం రోజుల్లోనే రెట్టింపైన ధరలు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఉల్లి ధరలు దేశ రాజధానిని మళ్లీ షేక్ చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు అదుపులోనే ఉన్న ఉల్లి ధర వారం రోజుల్లోనే అమాంతం పెరిగింది. ఆగస్టు 17న కిలో రూ. 35 ఉండగా, ప్రస్తుతం మిగతా9లో

# ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు..

సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కోదాడ మండలం దొరకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న కంటైనర్ లారీని ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి ఏలూరుకు 42 మంది ప్రయాణికులతో ఈ ప్రైవేటు బస్సు బయలుదేరింది. కోదాడ సమీపంలోని దొరకుంట వద్దకు రాగానే, జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన కంటైనర్‌ను డ్రైవర్ గమనించకపోవడంతో వేగంగా వెళ్లి ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు ఏం జరిగిందో తెలుసుకునే లోపే ఘోరం జరిగిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 42 మంది ఉన్నారు. మృతుల్లో ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉండగా, మరొకరి వివరాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌ల ద్వారా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా రహదారిపై వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట వద్ద ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్న ఆయన, ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పందించారు. మృతుల కుటుంబాలకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన కంటైనర్ ట్రక్కును ఒక ప్రైవేటు బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళలతో సహా మొత్తం ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 20 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటనపై మంత్రి తీవ్రంగా స్పందించారు. కోదాడ మండలం ద్వారకుంట వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సు సుమారు 42 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరుకు వెళుతోంది. ఇనుప రాడ్ల లోడుతో ఉన్న కంటైనర్‌ను బస్సు వేగంగా ఢీకొట్టడంతో, ఆ రాడ్లు బస్సు ముందు భాగంలోకి చొచ్చుకువచ్చాయి. ఫలితంగా డ్రైవర్ క్యాబిన్‌తో పాటు ముందు వరుసలోని ప్రయాణికుల సీట్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పలువురు ప్రయాణికులు బస్సులోనే ఇరుక్కుపోయి ప్రాణాలు కోల్పోవడం విషాదం నింపింది.

# ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా.. 28 నుంచి ఫ్లాట్ల కేటాయింపు

ఈ నెల 28 నుంచి 31 వరకు అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీ డ్రా ద్వారా ఫ్లాట్లను కేటాయించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. తొలి విడతలో 15 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని, దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని మంత్రి తెలిపారు. మొత్తం 60,720 దరఖాస్తులు రాగా, క్షుణ్ణంగా పరిశీలించి 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఎంపిక కానివారికి ఈఎండీ రూ.10 వేలను వారి ఖాతాల్లో జమ చేస్తామని స్పష్టం చేశారు. ఆగస్టు 28 నుంచి 31 వరకు వివిధ ప్రాంతాల్లో లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు మంత్రి షెడ్యూల్ ప్రకటించారు. 28న కౌకూర్, పాటిగడ్డ, జల్‌పల్లి, కుల్సుంపురలో, 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీ, బోయిన్‌పల్లి వంటి ప్రాంతాల్లో, 30న గాజుల రామారం, అంబర్‌పేట, 31న రాయదుర్గం, కేపీహెచ్‌బీ కాలనీలలో డ్రా ఉంటుందని వివరించారు. అంతేకాకుండా, మరో నాలుగు నియోజకవర్గాల్లో కొత్తగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎల్‌బీనగర్, గోషామహల్, ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో మొత్తం 1,920 ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. వీటికి సెప్టెంబరు 3 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కీలక ఖనిజాల వైపు సింగరేణి పరుగులు

భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై సంస్థ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కర్ణాటకలో సింగరేణి దక్కించుకున్న దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్‌పై ప్రత్యేకంగా చర్చించారు. సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమలరావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్‌పై క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా అధ్యయనం చేసేందుకు గురువారం సింగరేణి ఉన్నతాధికారులతో కలిసి దేవదుర్గ బ్లాక్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. ఖనిజ అన్వేషణకు అవసరమైన అనుమతులు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాల్లో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారాన్ని తీసుకుంటామని ఆయన చెప్పారు. దేవదుర్గ ప్రాజెక్టును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా బొగ్గు నుంచి కీలక, వ్యూహాత్మక ఖనిజాల రంగంలోకి సింగరేణి విస్తరణకు బలమైన పునాది పడుతుందని ఆయన చెప్పారు. మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి ఇకపై బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా కీలక, వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణకు గుండెకాయలాంటి ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిని మరింత లాభదాయకంగా తీర్చిదిద్ది, భవిష్యత్ తరాలకు బలమైన సంస్థగా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**దేవదుర్గపై ప్రత్యేక దృష్టి:**

దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ బ్లాక్‌లో ఇప్పటి వరకు చేపట్టిన పనులు, భౌగోళిక పరిస్థితులు, ఖనిజ నిక్షేపాల అన్వేషణకు చేపట్టాల్సిన తదుపరి చర్యలపై ఉప ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్వేషణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గురువారం సింగరేణి ఉన్నతాధికారుల బృందంతో కలిసి దేవదుర్గ బ్లాక్‌ను సందర్శించనున్నారు. ఖనిజ అన్వేషణ వేగవంతానికి అవసరమైన సహకారంపై కర్ణాటక ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. కీలక ఖనిజాల రంగంలో సింగరేణి విస్తరణకు దేవదుర్గ బ్లాక్‌ను ఒక కీలక అవకాశంగా మలచాలని అధికారులకు సూచించారు.

**అన్ని ఖనిజ వేలాల్లో పాల్గొనాలి:**

దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ సింగరేణి తన కార్యకలాపాలను విస్తరించాలని భట్టి విక్రమార్క సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే బొగ్గు, కీలక ఖనిజాల వేలం ప్రక్రియలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ, సింగరేణికి అనుకూలమైన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. సింగరేణి ఇకపై కేవలం బొగ్గు మైనింగ్‌కే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల మైనింగ్‌లోనూ తనదైన ముద్ర వేయాలని పేర్కొన్నారు. త్వరలో వనాడియం, టైటానియం వంటి కీలక ఖనిజ బ్లాక్‌లు వేలానికి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వాటిని దక్కించుకునేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలని సూచించారు. ఇందుకు అవసరమైన అన్ని విధాల సహకారాన్ని ప్రజా ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, పారిశ్రామిక రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల మైనింగ్ వైపు సింగరేణి అడుగులు వేయాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో ఈ ఖనిజాలకు పెరగనున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొత్త అవకాశాలను గుర్తించాలని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఖనిజ అవకాశాలను అధ్యయనం చేసేందుకు దక్షిణాఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ తదితర దేశాల్లోని అవకాశాల పరిశీలనకు అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించినట్లు తెలిపారు. అంతర్జాతీయంగా అందుబాటులోకి వచ్చే అవకాశాలను పరిశీలించి సింగరేణికి ప్రయోజనకరమైన ప్రాజెక్టులపై ముందడుగు వేయాలని సూచించారు.

**డిమాండ్‌కు తగ్గట్టుగా బొగ్గు ఉత్పత్తి:**

ఒకవైపు కీలక ఖనిజాల రంగంలో విస్తరిస్తూనే మరోవైపు సంస్థ ప్రధాన కార్యకలాపమైన బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి కొనసాగించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో డిమాండ్‌కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్, ఇంధన భద్రతకు మరింత ప్రాధాన్యం ఏర్పడిందని, ఈ విషయంలో సింగరేణి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తిలో అనుభవాన్ని ఉపయోగించుకుంటూనే, కీలక ఖనిజాల రంగంలోనూ సింగరేణిని దేశంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దేందుకు పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మా బిడ్డ మాటలతో మాకేంటి సంబంధం..

మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం కోసం ఉత్కంఠ కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రజాభ వన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కొండా మురళి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశమయ్యారు. భేటీ అనంతరం కొండా మురళి మాట్లాడుతూ క్రమశిక్షణ కమిటీ నివేదికపై భట్టితో చర్చించలేదని, ఓ బిల్లు విషయంలోనే ఆయనను కలిసినట్లు తెలిపారు. తన కుమార్తె సుస్మితకు స్వతంత్రంగా మాట్లాడే హక్కు ఉందని స్పష్టం చేశారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై కాంగ్రెస్ నాయకత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందనే ఉత్కంఠ కొనసాగుతుండగానే.. ఈ అంశంలో మరికొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజాభ వన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కొండా మురళి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశం కావడం హాట్ టాపిక్‌గా మారింది. కొండా సురేఖ, చిన్నారెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నేతల తీరుపై టీపీసీసీకి క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన క్రమంలో.. కొండా మురళి, రాజగోపాల్ రెడ్డి భట్టి విక్రమార్కను కలవడం చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశంలో పలు విషయాలను మాట్లాడినట్లు తెలుస్తోంది. అధిష్టానం నిర్ణయం ఎలా ఉండబోతోంది.. అలాగే.. ఎలాంటి పరిణామాలుంటాయి..? అనే విషయాలను భట్టితో కొండా మురళి.. మాట్లాడినట్లు సమాచారం..అయితే.. భట్టి విక్రమార్కతో భేటీ అనంతరం కొండా మురళి కీలక వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలపై భట్టితో చర్చించలేదని స్పష్టంచేశారు. సుస్మిత ఆమెకు నచ్చినట్టుగానే ఉంటుందన్నారు. తన కూతురికి స్వతంత్రంగా మాట్లాడే హక్కు ఉందన్నారు. ఓ బిల్లుపై చర్చించేందుకు భట్టి దగ్గరికి వచ్చానని.. భట్టితో క్రమశిక్షణ కమిటీ రిపోర్టుపై చర్చించలేదని కొండా మురళి కామెంట్ చేశారు. సురేఖ అందుబాటులో లేదనడం అవాస్తవమని, వరంగల్‌లో పర్యటిస్తున్నారని పేర్కొన్నారు. సుస్మితకు 38ఏళ్లు, ఆమెకు 15ఏళ్ల వరల్డ్ చాంపియన్ కొడుకున్నాడని.. సుస్మిత తనకు తగ్గట్టుగా తాను ఉంటుందన్నారు. గాంధీ కుటుంబంపై పూర్తి విశ్వాసముందని, కాంగ్రెస్ లోనే కొనసాగుతానని కొండామురళి తెలిపారు.

# ఏఐతో మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉంది

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురాకపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు.గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు పూర్తి భిన్నమైనదని గేట్స్ స్పష్టం చేశారు. ఏఐ వల్ల అనేక ఉద్యోగాలు శాశ్వతంగా కనుమరుగైపోతాయని, కేవలం కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని తెలిపారు. ఏఐ కోడింగ్ సామర్థ్యాలు తనను ఎంతగానో ఆశ్చర్యపరిచాయని, నిపుణులైన మనుషుల కంటే మెరుగ్గా పనిచేస్తున్న ఈ సాంకేతికత వల్ల సమీప భవిష్యత్తులోనే ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ కంపెనీలు దీనివల్ల వచ్చే ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నాయని, పెట్టుబడులు తగ్గిపోతాయనే భయంతో అసలు ఆందోళనలను బహిరంగంగా అంగీకరించడం లేదని విమర్శించారు. మనుషుల ఉపాధిని కాపాడేందుకు గేట్స్ కొన్ని సంచలనాత్మక ప్రతిపాదనలు చేశారు. ఏఐ, రోబోలను ఉపయోగిస్తూ మనుషులను ఉద్యోగాల నుంచి తొలగించే కంపెనీలపై ప్రత్యేక పన్ను (Robot / AI Tax) విధించాలని, ఆ ఆదాయంతో ఉద్యోగాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని సూచించారు. అలాగే కొన్ని రంగాలను కేవలం "మనుషులకు మాత్రమే పరిమితం" (ఎబఝిఅ =వంవతీజవస) చేయాలని... ఉదాహరణకు వైద్యరంగంలో రోగికి వ్యాధి వివరాలు చెప్పడం లేదా కేర్ గివింగ్ వంటి బాధ్యతలను మనుషులే నిర్వహించేలా చట్టాలు తేవాలని ప్రతిపాదించారు.

## కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే.. రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఈరోజు ఏర్పాటు చేసిన 22ఏ బాధితుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను విక్రయిస్తూ భావి తరాలకు కనీసం స్థలం కూడా లేకుండా చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. సామాన్య ప్రజల ఆస్తులనేమో 22ఏ నిషేధిత జాబితాలోకి నెడుతూ, ప్రభుత్వ భూములను మాత్రం ముఖ్యమంత్రి సోదరుల చేతుల్లోకి వెళ్లేలా చేస్తున్నారని విమర్శించారు. లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను పేదల వద్ద నుంచి లాక్కొని, కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఎప్పుడు 'హైడ్రా' వచ్చి ఇళ్లను కూలుస్తుందో, ఎప్పుడు 22ఏ పేరుతో తమ భూములను గుంజుకుంటారోనని ప్రజలు భయాందోళనలతో బతుకుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలను, ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22ఏ జాబితాలో చేర్చిందని ఆరోపించారు. ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుతూ... జాబితా నుంచి భూములను తొలగించడానికి 30 శాతం వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు.

## తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకం..

బీసీ సామాజికవర్గానికి చెందిన మహిళలకు ఈ పథకం వర్తిస్తుంది. 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ బీసీ మహిళలు ఈ పథకం ద్వారా లబ్ది పొందవచ్చు. రూ.12 వేల విలువ చేసే ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అర్హులైనవారికి ఉచితంగా అందించనున్నారుబీసీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో పథకం బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని తెలంగాణ బీసీ కార్పొరేషన్ ద్వారా వీటిని మహిళలకు అందించనున్నారు. బీసీ కార్పొరేషన్ ఈ పథకాన్ని అమలు చేయనుండగా.. లబ్దిదారులను ఎంపిక చేసి ఉచితంగా కుట్టు మిషన్లను అందించనుంది. ఈ పథకంలో లబ్ది పొందాలంటే వయస్సు 18 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు ఉండాలి. అలాగే పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల వార్షిక ఆదాయం ఉండాలి. ఇక ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికేట్ వంటి డాక్యుమెంట్స్ కలిగి ఉండాలి. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఒక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పోర్టల్ ద్వారా సులువుగా అప్లై చేసుకోవచ్చు.ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..? ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకానికి అర్హులైనవారు TGOBMMS పోర్టల్ https://tgobmms.cgg.gov.in/లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. సెప్టెంబర్ 15వ తేదీలోగా అప్లై చేసుకోవాలి. సంబంధిత జిల్లా బీసీ అభివృద్ధి అధికారి, ఈడీ బీసీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నిరుద్యోగ బీసీ మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా మహిళల కోసం ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలను అమలు చేస్తోంది. డ్వాక్రా సంఘాల ద్వారా పూచీకత్తు లేని రుణాలను అందిస్తోంది. ఈ రుణాలకు వడ్డీ రేటు కూడా తక్కువగా ఉంటుంది. అలాగే మహిళల కోసం శక్తి బజార్లను తీసుకొచ్చింది. ఈ బజార్లలో డ్వాక్రా మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించుకోవచ్చు.

# నేపాల్ వరదల్లో ప్రళయం 105 మంది భారతీయులు గల్లంతు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

హిమాలయ దేశం నేపాల్ లో మెరుపు వరదలు పెను విధ్వంసం సృష్టించాయి. టిబెట్ సరిహద్దు దిశ నుంచి ఉగ్రరూపం దాల్చి ప్రవహించిన భోటేకోశీ నది తీర ప్రాంతాలను ముంచెత్తింది. నువాకోట్, ధాడింగ్, రసువా జిల్లాల్లో పలు గ్రామాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందగా, పెద్ద సంఖ్యలో ప్రజలు, రక్షణ సిబ్బంది గల్లంతయ్యారు. వరదల ధాటికి ఆరు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నేపాల్ సైన్యం హెలికాప్టర్లతో సహాయక చర్యలను ముమ్మరం చేసింది. గల్లంతైన 384 మంది పర్యాటకుల్లో 105 మంది భారతీయులు ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# జూనియర్ ఆట్యాపాట్యా క్రీడాకారుల జిల్లా స్థాయి ఎంపికలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 26 బుధవారం

.కరీంనగర్ జిల్లా ఆట్యాపాట్యా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జూనియర్ బాలబాలికల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పలు వురు బాలబాలికలు ఉత్సాహంగా హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 29, 30 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలి కలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అందరి సహకారంతో జూనియర్ ఆట్యాపాట్యా ఎంపికల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎంపికలకు జిల్లాలోని వివిధ ప్రాం తాల నుంచి పలువురు బాలబాలికలు ఉత్సాహంగా హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 29, 30 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బన్సీలాల్ గారు హాజరయ్యారు. కరీంనగర్ జిల్లా ఆట్యాపాట్యా అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవి గారు, కార్యదర్శి అశోక్ గారు, వ్యాయామ ఉపాధ్యాయులు అఫ్సా , అంజయ్య రాజు శంకరయ్య తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. అందరి సహకారంతో జూనియర్ ఆట్యాపాట్యా ఎంపికల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల్సిందే

-అఖిల భారత యువజన సమాఖ్య గార్ల మండల మహాసభలో సిపిఐ తొరూరు మండల కార్యదర్శి బందు మహేందర్

-జిల్లా ప్రధాన కార్యదర్శి జలగం ప్రవీణ్ డిమాండ్

లితొర్రూర్‌లిపాలకుర్తి) మహబూబాద్ జిల్లా)

తెలంగాణ పత్రిక





అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ తొర్రూర్ మండల మహాసభ పాలకుర్తి పాలకుర్తి లయన్స్ భవనంలో బూర్గు వీరేశం అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన అఖిలభారత యువజన సమాఖ్య సిపిఐ తొరూరు మండల కార్యదర్శి బందు మహేందర్, జిల్లా ప్రధాన కార్య దర్శి జలగం ప్రవీణ్ మాట్లాడుతూ మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశాడని విభజన హామీ చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు నాణ్యత లేదని దాత వేస్తున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సుమారు 20వేల మందికి ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు దున్నపోతు మీద వర్షం పడ్డట్టే బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్ర హక్కులను ఢిల్లీలో అడగడంలో పూర్తిగా విఫలమ య్యారని రానున్న కాలంలో అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల కోసం ఉధృతం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఉద్యమం చేస్తామన్నారు ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 27న అఖిలభారత యువజన సమైక్య జిల్లా మహాసభ మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతుందని ఈ మహాసభకు గార్ల మండలం నుంచి యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తొర్రూర్ మండల ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లుగా బూర్గు వీరేష్ ,పెరబోయిన క్రాంతికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..మొత్తం 9 మందితో కమిటీ వేయడం జరిగింది..ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కోటగిరి యాకాంతం శివప్రసాద్, పత్తి శివ, ఎడెల్లి మురళి, లోకేష్, బానోత్ రమేష్ ఉదయ్,రాంబాబు, వేణు, శ్రీకాంత్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# రక్షాబంధనం ఆగస్టు 28నే.. శుభ సమయాలు ఇవే

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 26

దమ్మపేట: రక్షాబంధనం ఏ రోజు, ఏ సమయంలో నిర్వహించాలనే విషయంలో భక్తుల్లో నెలకొన్న సందేహాలకు దమ్మపేటకు చెందిన సిద్ధాంతి విజయమారుతిశర్మ స్పష్టతనిచ్చారు. శ్రావణ పూర్ణిమ ఆగస్టు 27 గురువారం ఉదయం 9.08 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 28 శు క్రవారం ఉదయం 9.48 గంటలకు ముగుస్తుం దని తెలిపారు. అయితే గురువారం ఉదయం 9.08 గంటల నుంచి రాత్రి 9.32 గంటల వరకు భద్రకరణం ఉండటంతో ఆ సమయంలో రక్షాబంధనం నిర్వహించరాదని పేర్కొన్నారు.



భద్రకరణ సమయంలో రక్షాబంధనం నిషిద్ధమని, అపరాహ్నం లేదా ప్రదోష సమయంలో కూడా భద్రకరణ స్పర్శ ఉంటే రాఖీ కట్టకూడదని వివరించారు. అలాగే వర్జ్య, దుర్ముహూర్తాలను కూడా నివారించాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 28 శుక్రవారం ఉదయం 5.54 గంటల నుంచి 9.48 గంటల మధ్య రక్షాబంధనం నిర్వహించు కోవచ్చని తెలిపారు. అయితే వర్జ్య, దుర్ముహూర్తాలను మినహాయించి ఉదయం 5.54 నుంచి 8.23 గంటల వరకు, తిరిగి ఉదయం 9.15 నుంచి 9.44 గంటల వరకు రక్షాబంధనం నిర్వహించడం శుభకరమని సిద్ధాంతి విజయమారుతిశర్మ తెలిపారు.

# పోలీసుల ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 26



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున భద్రాచలం పట్టణం లోని శుభాష్‌నగర్ కాలనీలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.కాలనీలోని 262 ఇళ్లను తనిఖీ చేసి, అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాలనీలోని వాహనాలను తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని, పెండింగ్ చలాన్లు ఉన్న 82 ద్విచక్ర వాహనాలను గుర్తించి, పెండింగ్ చలాన్లను వసూలు చేశారు. సరైన నంబర్ ప్లేట్లు లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అనంతరం భద్రాచలం డిఎస్పి కాలనీవాసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నంబర్ ప్లేట్లను ట్యాంపర్ చేయడం, నంబర్



ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా వంటి మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. గంజాయికి బానిసైన వ్యక్తుల వివరాలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వారిని డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా కాలనీల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో వారి పూర్తి వివరాలను తెలుసుకుని తగిన ధృవీకరణ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నాభావు సాటే సేవలు చిరస్మరణీయం



ముధోల్:26ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ప్రముఖ సామాజిక సంస్కర్త, దళిత సాహిత్య పితామహుడు అన్నా భావు సాటే సేవలు చిరస్మరణీయ సర్పంచ్ సర్వేశ్,ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ లు అన్నారు.బుధవారం మండలంలోని చించాల గ్రామంలో అన్నా బహు భా వు సాటే 106వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ముందుగా అన్నా భావు సాటే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అణగారిన వర్గా లకోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నా భావు సాటే అని కొనియాడారు. స మాజం కోసం ఆయన చేసిన మంచి పనులను గుర్తు చేశారు. దీంతో ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సాధించాలని అన్నారు. తల్లిదండ్రులతో గౌరవంగా మర్యాదగా మెలగాలన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, యువకులు ,ఏబీఎస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రామవరం అర్బన్ హెల్త్ సెంటర్‌లో వన మహోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 26

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో కొబ్బరి మొక్కలను నాటారు. వన మహోత్సవం సందర్భంగా ఆసుపత్రికి కొబ్బరి మొక్కలను వితరణగా అందజేశారు. లయన్ పగడాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పి. మిల్లినియం క్లబ్ అధ్యక్షులు లయన్ ధోతి బాబురావు, లయన్ గుబ్బల వాసు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రి నర్సింగ్ ఆఫీసర్ బడికల శంకరమ్మతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాదకరమైన, పచ్చని వాతావరణాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ ప్రమాద బాధితుడిని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు శ్రీరాములు ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై కల్వకుర్తిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి శ్రీరాములును పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన శ్రీరాములు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుతో పాటు ప్రస్తుతం అందుతున్న వైద్యం, చికిత్సకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.శ్రీరాములు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోలే వెంకటేశ్, కుమార్, రాములు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధనం ఆగస్టు 28నే జరుపుకోవాలి

-ఇవే పండగ శుభ సమయాలు
-గంభీరావుపేట గ్రామ సిద్ధాంతి రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు)

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26



రక్షాబంధనం ఏ రోజు, ఏ సమయంలో నిర్వహించాలనే విషయంలో భక్తుల్లో నెలకొన్న సందేహాలకు గంభీరావుపేట పట్టణ సిద్ధాంతి రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు) స్పష్టతనిచ్చారు శ్రావణ పూర్ణిమ ఆగస్టు 27 గురువారం ఉదయం 9.08 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 28 శుక్రవారం ఉదయం 9.48 గంటలకు ముగుస్తుందని తెలిపారు. అయితే గురువారం ఉదయం 9.08 గంటల నుంచి రాత్రి 9.32 గంటల వరకు భద్రకరణం ఉండటంతో ఆ సమయంలో రక్షాబంధనం నిర్వహించరాదని పేర్కొన్నారు. భద్రకరణ సమయంలో రక్షాబంధనం నిషిద్ధమని, అపరాహ్నం లేదా ప్రదోష సమయంలో కూడా భద్రకరణ స్పర్శ ఉంటే రాఖీ కట్టకూడదని వివరించారు. అలాగే వర్జ్య దుర్ముహూర్తాలను కూడా నివారించాలని సూచించారు ఈనేపథ్యంలో ఆగస్టు 28 శుక్రవారం ఉదయం 5.54 గంటల నుంచి 9.48 గంటల మధ్య రక్షాబంధనం నిర్వహించుకోవచ్చని తెలిపారు అయితే వర్జ్య, దుర్ముహూర్తాలను మినహాయించి ఉదయం 5.54 నుంచి 8.23 గంటల వరకు, తిరిగి ఉదయం 9.15 నుంచి 9.44 గంటల వరకు రక్షాబంధనం నిర్వహించడం శుభకరమని సిద్ధాంతి రాచర్ల పార్థసారథి శర్మ తెలిపారు.

## టేక్మాల్‌లో ఘనంగా మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలు



తెలంగాణ పత్రిక టేక్మాల్ 26 ఆగస్ట్

టేక్మాల్: మండల కేంద్రంలో మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ముస్లిం మైనారిటీలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు ప్రవక్త మహమ్మద్ ప్రవచించిన శాంతి, సోదరభావం, మానవత్వం వంటి సందేశాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, మత పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పలు ఏర్పాట్లు చేశారు. మత సామరస్యాన్ని కాపాడుతూ మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించారు.

## 27న ఓటరు జాబితా పఠనం.. ప్రతి ఓటరూ పరిశీలించాలి

కొత్తగూడెం ఆర్‌సీ, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 27న ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అంకిత్ తెలిపారు. ఈ గ్రామసభల్లో బూత్ స్థాయి అధికారులు ముసాయిదా ఓటరు జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లందరూ గ్రామసభలకు హాజరై జాబితాలో తమ పేరు నమోదై ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటర్లకు కలెక్టర్ విజ్ఞప్తి: 27న జరిగే గ్రామసభల్లో పాల్గొని ఓటరు జాబితాను పరిశీలించుకోవడంతో పాటు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాను తనిఖీ చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.

# పాముకాటు బాధితుడికి పునర్జన్మ.. ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన యశోద ఆసుపత్రి వైద్యులు

-మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతమైన చికిత్స
-వెంటిలేటర్‌పై చికిత్స అనంతరం పూర్తిగా కోలుకున్న బాధితుడు...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి,)ఆగస్టు 26

పాముకాటుతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఓ వ్యక్తికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు సకాలంలో అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలోని వంగూరు ప్రాంతానికి చెందిన శేఖర్ పాము కాటుకు గురై నాడీ వ్యవస్థ, శ్వాసకోశం, గుండె పనితీరు తీవ్రంగా దెబ్బతినడంతో విషమ పరిస్థితిలో ఆసుపత్రికి చేరుకున్నారు. ఛాతీనొప్పి, స్పృహ కోల్పోవడంతో శేఖర్‌ను యశోదా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల్లో న్యూరోటాక్సిక్ స్నేక్ ఎన్వెనమేషన్, అక్యూట్ ఎన్సెఫలోపతి, తీవ్రమైన శ్వాస వైఫల్యం, గుండె ఎడమ జఠరిక పనితీరు గణనీయంగా తగ్గడం వంటి సమస్యలను వైద్యులు గుర్తించారు. పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో వైద్యులు వెంటనే రోగిని వెంటిలేటర్‌పై ఉంచి,



యాంటీ స్నేక్ వెనమ్ అందించారు. క్రిటికల్ కేర్ విభాగంలో నిరంతర మానిటరింగ్‌తో చికిత్స కొనసాగించారు. చికిత్సకు రోగి క్రమంగా స్పందించడంతో నాడీ వ్యవస్థ, స్పృహలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. శ్వాసకోశ పనితీరు మెరుగుపడటంతో కొంతకాలం తర్వాత వెంటిలేటర్ నుంచి రోగిని విజయవంతంగా బయటకు తీసుకువచ్చారు. గుండె పనితీరు, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలను సైతం వైద్యులు సమర్థవంతంగా నియంత్రించడంతో శేఖర్ ఆరోగ్యం క్రమంగా స్థిరపడింది. ప్రస్తుతం ఆయన పూర్తిగా కోలుకుని, స్థిరమైన ఆరోగ్యంతో ఇంటికి వెళ్లినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు డా. రంగా సంతోష్ కుమార్, డా. కళాధర్, డా. శబరీనాథ్ సముద్రాల మాట్లాడుతూ.. న్యూరోటాక్సిక్ పాము విషం నాడులు, కండరాల పనితీరును తీవ్రంగా దెబ్బతీసి ప్రాణాపాయ పరిస్థితికి దారితీయవచ్చని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో సకాలంలో యాంటీ స్నేక్ వెనమ్ ఇవ్వడం, శ్వాసకోశానికి అవసరమైన సహాయక చికిత్స అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. యశోదా ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిటూరి మాట్లాడుతూ.. వివిధ వైద్య విభాగాల సమన్వయం, అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, మెకానికల్ వెంటిలేషన్, నిరంతర మానిటరింగ్ ద్వారా విషమ పరిస్థితుల్లో ఉన్న రోగులకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. సకాలంలో సరైన వైద్యం అందితే పాముకాటు బాధితుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని, పాము కాటుకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సమీపంలోని అత్యవసర వైద్య సదుపాయం ఉన్న ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు.

# కాంగ్రెస్ హయాంలోనే పేదల సొంతింటి కల సాకారం

ముధోల్:26ఆగస్టు(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదల సొంత ఇంటికళ సాకారమవు తుందని అష్ట సర్పంచ్ రావుల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని సంగీత - గౌతమ్, సుజాత-నరేష్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షకు



అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు గృహప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. లబ్దిదారు లను శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ రావుల గంగా రెడ్డి,ఇందిరమ్మ కమిటి సభ్యులు ఎస్.కే నజీమ్, పల్లె నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేల నుంచి నార్సింగి రోడ్డుతో ప్రజల అవస్థలు

-దారిపొడవునా గుంతలే.. ప్రయాణం సాగేదెలా..?

పాపన్నపేట,ఆగస్టు 26:(తెలంగాణ పత్రిక)

మెదక్ జిల్లా, పాపన్నపేట మండలం, పెద్దశంకరంపేట్ (ఎ) ఎల్లుపేట,ఎల్పుగొండ, అర్కేల, డాక్య తండా, గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారిపొడవునా ఏర్పడిన గుంతలు, రోడ్డుపై కనిపిస్తున్న గుంతలతో వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా మారుతున్న పరిస్థితి నెలకొంది. ఏళ్లుగా ఈ రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రహదారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర



వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్సు,ఇతర వాహనాలు కూడా ఇబ్బం దులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటు న్నారు. ప్రభుత్వాలు మారుతున్నా,ప్రజల అవస్థలు తీరడం లేదు. నార్సింగి రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు రహదారి పరిస్థితిని పరిశీలించి,వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. తాత్కాలికంగా గుంతలు పూడ్చడం కాకుండా నాణ్యమైన రహదారి నిర్మాణం చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులకు చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఔషధ వన మూలికలపై అవగాహన సదస్సు

-ఔషధ వనమూలికలపై సంప్రదాయ జ్ఞాన డాక్యుమెంటేషన్ పై వివరించిన.
-ఫ్. బి. ఒ. అశ్విని

వెంకటాపురం. (నూగురు) ఆగస్టు 26. తెలంగాణ పత్రిక.

ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధిలో లో గల పెంకవాగు గ్రామంలో కమ్యూనిటీ హాల్ లో అడవి ఆహార పదార్థాలు మరియు ఔషధ మూలికలపై సాంప్రదాయ జ్ఞాన డాక్యుమెంటేషన్ పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్ బి ఒ అశ్విని ఫ్ స్ ఓ చంద్రమోహన్ సర్పంచ్ చందా శిరీష పాల్గొన్నారు. అశ్విని మాట్లాడుతూ అడవి ఆహార పదార్థాలు మరియు ఔషధ మూలికలు గ్రామీణ, గిరిజన సమాజాల జీవన




విధానంలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. తరతరాలుగా ప్రజలు అడవిలో లభించే వివిధ ఆకులు, కాయలు, పండ్లు, వేర్లు, గింజలు మరియు ఇతర సహజ వనరులను ఆహారంగా ఉపయోగిస్తూ వస్తున్నారు. అదేవిధంగా, స్థానికంగా లభించే ఔషధ మొక్కల ఉపయోగం, వాటి గుర్తింపు, సేకరణ మరియు సంప్రదాయ వినియోగంపై విలువైన జ్ఞానం సమాజంలో ఉంది. ఈ అధ్యయనం యొక్క ప్రధాన ఉద్దేశ్యం స్థానిక ప్రజల్లో ఉన్న అడవి ఆహారాలు మరియు ఔషధ మూలికలకు సంబంధించిన సాంప్రదాయ జ్ఞానాన్ని సేకరించి, పద్ధతిగా నమోదు చేయడం. ఈ జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడంతో పాటు, జీవవైవిధ్య పరిరక్షణ మరియు స్థానిక సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు దోహదపడటం ఈ డాక్యుమెంటేషన్ యొక్క ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ యానిమేటర్స్ ప్రశాంత్ నరేష్ ఉషా ఇందిరా పద్మ గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మానం

-జిల్లా గౌడ సంఘశీ యువజన అధ్యక్షులు అబ్బసాని సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26

తెలంగాణ గౌడ యువజన సంఘం గంభీరావుపేట మండల నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ సూచనల మేరకు, జిల్లా అధ్యక్షులు అబ్బసాని సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశయ్యగారి చంద్రశేఖర్ గౌడ్ పలువురు గౌడ యువకులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన మండల కార్యవర్గ సభ్యులను జిల్లా యువజన గౌడ సంఘ అధ్యక్షులు అబ్బసాని సందీప్ గౌడ్ బుధవారం రోజున ఎన్నికైన యువజన గౌడ సంఘ సభ్యులుమండల అధ్యక్షులు గొల్లపల్లి నరేష్ గౌడ్,ఉపాధ్యక్షులు గుర్రం రాజు గౌడ్ కొత్తపల్లి కుషిగుంపుల సురేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఆశయ్యగారి నవీన్ గౌడ్ తో పాటు పలువురు కార్యదర్శులను గౌడ సంఘ



సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

తెలంగాణ పత్రిక దమ్మపేట, ఆగస్టు 26:

దమ్మపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. మండలంలోని జగ్గారం గ్రామంలో కూరం నాగరాజుకు దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న బ్యాటరీతో నడిచే నాలుగు చక్రాల వాహనాన్ని అందజేశారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పట్వారిగూడెంలో శ్రీరాముల శ్రీనివాసాచారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. తర్వాత బాలరాజుగూడెంలో కుర్సం కుటుంబం నిర్వహించిన వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వారి



దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్ర



తినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గిరిజనులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలి

-జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్

-ఐడీఓసీ కార్యాలయంలో 40 కేసులపై సమగ్ర విచారణ

/కొత్తగూడెం, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):

షెడ్యూల్ తెగల (ST) హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమానికి సంబంధించి అందిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో షెడ్యూల్ తెగలకు చెందిన పలు ఫిర్యాదులు, కేసులపై ఆయన సమగ్ర విచారణ చేపట్టారు. కమిషన్‌కు అందిన మొత్తం 40 కేసులను పరిశీలించిన ఆయన, ఆయా అంశాలపై ఫిర్యాదుదారులు, సంబంధిత శాఖల అధికారుల నుంచి నేరుగా ?లను అడిగి తెలుసుకున్నారు. ఈ





సందర్భంగా కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ... గిరిజనుల సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి జాప్యం వహించవద్దని తేల్చిచెప్పారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా విచారణ వేగవంతం చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేసుల



కు సంబంధించిన పురోగతి, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై సమీక్ష జరిపి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ విచారణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (ఇా) రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో పాటు పలు శాఖల అధికారులు, బాధితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు దళారుల పాలు: సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తీవ్ర ఆగ్రహం

-దమ్మపేట ఏజెన్సీలో రూ. కోట్ల విలువైన భూాక్రమణ

-30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజనులపై అక్రమ కేసులు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 26

అశ్వరావుపేట: ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములు బడా బాబులు, రియల్ ఎస్టేట్ దళారుల చేతుల్లో బలైపోతున్నాయని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు పండూరి వీరబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దమ్మపేట మండలం, బంజర్ గ్రామంలోని 1458/1/19 సర్వే నంబరు భూమికి సంబంధించి బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

**అధికారుల కుమ్మక్కు -- దళారులకు కట్టబెట్టే కుట్ర**

రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు కుమ్మక్కై ఏజెన్సీ ప్రాంతంలోని విలువైన 1458/1/19 సర్వే నంబరు ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అక్రమంగా కట్టబెడుతున్నారని వీరబాబు ఆరోపించారు. సుమారు 30 సంవత్సరాలుగా ఈ భూములను నమ్ముకుని, పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న పేద గిరిజనులకు ఎలాంటి హక్కులు లేవంటూ అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. పేదలపై అక్రమ





కేసులు బనాయిస్తూ, వారి పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**చనిపోయిన వారి పేరుతో నకిలీ సంతకాలు**

రెవెన్యూ అధికారులు లంచాలకు కక్కుర్తి పడి ఇష్టారాజ్యంగా నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నారని విమర్శించారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వని అధికారులు, దళారులకు మాత్రం అడ్డదారిలో భూములను కట్టబెట్టడం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తుల పేరిట సంతకాలు సృష్టించి, ఈ భూములను ఎవరికి రాసిచ్చారో, కోట్ల రూపాయల విలువైన ఈ ఆస్తులు ప్రస్తుతం ఎవరి చేతుల్లో ఉన్నాయో రెవెన్యూ శాఖ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బహిరంగ ప్రశ్నలు**

"ఒక్క గజం ప్రభుత్వ భూమి కూడా అన్యాయంగా పోనివ్వం" అని చెప్పిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ఇప్పుడు ఏజెన్సీ భూములు దళారుల పాలవుతుంటే ఎక్కడ ఉన్నారు గత సంవత్సరం డిసెంబర్ 26న హడావుడి చేసిన మంత్రి, అప్పటి నుండి ఇప్పటివరకు రెవెన్యూ శాఖలో జరుగుతున్న అక్రమాలపై ఎందుకు దృష్టి సారించడం లేదు మీ అధికారులకు ముడుపులు అందడం వల్లే ఈ అక్రమాలు జరుగుతున్నాయా భయపెట్టి సంతకాలు తీసుకుని జారీ చేసిన 1458/1/19 సర్వే నంబరు పాస్ పుస్తకాలను తక్షణమే రద్దు చేస్తారా లేరా వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని పండూరి వీరబాబు పేర్కొన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి 1458/1/19 సర్వే నంబరు భూముల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, గిరిజన పోడు సాగుదారులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# ఆళ్లపల్లి మండల ప్రజలు 108 సేవలను సద్వినియోగం చేసుకోండి

-ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ సూచన

ఆళ్లపల్లి ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక)

ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే 108 అత్యవసర అంబులెన్స్ సేవలను ఆళ్లపల్లి మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ సూచించారు.మంగళవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ సతీష్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని అత్యవసర పరికరాలు, మందులు,



ఆక్సిజన్ సిలిండర్ పనితీరు, లాగ్‌బుక్, కేస్‌షీట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం విధుల్లో ఉన్న ఈఎంటీ భాగ్యమ్మ, పైలెట్ శ్రీహర్షలకు పలు సూచనలు చేశారు.అత్యవసర సమయంలో ప్రజలకు మరింత వేగంగా,మెరుగైన సేవలు అందించేందుకు అంబులెన్స్‌ను ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 108కు సమాచారం అందించండి. మీ ప్రాణాలను కాపాడేందుకు 108 సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి అని ఆయన పేర్కొన్నారు

# నిరుపేద మృతురాలి కుటుంబానికి హరీశ్ రావు చేయూత

-బిజుగ బాల పోచవ్వ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం



నంగునూరు, ఆగస్టు 26(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన బిజుగ బాలపోచవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె మృతితో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు స్పందించి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. హరీశ్ రావు సూచన మేరకు స్థానిక నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమాజంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మానవతా దృక్పథంతో సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన హరీశ్ రావుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఇంగే నరేశ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర బాబు, మాజీ ఉప సర్పంచి మంగళారపు తిరుపతి, వార్డు సభ్యులు లోకటి సత్తయ్య, వెంకటేశం, ఇంగే అజయ్, గజవెల్లి బన్నీ, పాటు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యోగా పోటీల్లో తానూర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ





తానూర్: 26ఆగస్టు(తెలంగాణ పత్రిక)

భైంసా వేదికగా నిర్వహించిన ఒలింపియాడ్ జిల్లా స్థాయి యోగా పోటీల్లో తానూర్ పీఎంశ్రీ జెడ్పీ ఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 9వ తరగతి విద్యార్థి పీ. అమృత్, 8వ తరగతి విద్యార్థి ఎస్. గోవింద్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబు తెలిపారు.

# నూతన ఎస్సైని కలిసిన గౌడ సంఘ సభ్యులు



ఇల్లంతకుంట ఆగస్టు 26 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంటకు నూతనంగా వచ్చిన ఎస్సై ఉపేంద్ర చారిని మండల గౌడ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్, గౌరవ అధ్యక్షుడు, ముత్యం బాల గౌడ్, ఇల్లంతకుంట గ్రామ అధ్యక్షుడు కోయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంత రమేష్ అనంతారం సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేష్, వోల్లాల రాములు ,అంతటి శ్రీనివాస్, బండారి దేవయ్య, ముంజ భాస్కర్, బొంగొని అనిల్, మెడికల్ షాప్ హరీష్, కత్తి బాలయ్య, జ్ఞానేశ్వర్, వోల్లాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు,

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా మాజీ ఎంపీపీ కూనారపు రేణుక

ఓదెల ఆగస్టు 26 తెలంగాణ పత్రిక



బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఓదెల మండల ంలోని నాంసానిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కూనారపు రేణుక దేవి నియమితులయ్యారు ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరి ంచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞ తలని నాపై నమ్మకంతో పార్టీ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి కి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డికి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారత్ కి మరియు ఓదెల మండల బిజెపి నాయకులకు కార్యకర్తలు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్తకు వెన్నంటి ఉండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం కోసం నా సాయి శక్తుల కృషి చేస్తానని నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు తప్పకుండా పార్టీ నమ్మకానికి రుణపడి ఉంటూ పార్టీ ఎలాంటి పిలుపు ఇచ్చిన దానికి అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

## జాతీయ కబడ్డీ రెఫరీ పరీక్షలో హరికృష్ణ,రాజేందర్ రెడ్డి సత్తా

ఓదెల ఆగస్టు 26 తెలంగాణ పత్రిక





నేషనల్ కబడ్డీ రెఫరీ టెస్ట్‌లో అర్హత సాధించిన ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల పిడి హరికృష్ణ పోత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాల పిడి కొత్తిరెడ్డి రాజేందర్ రెడ్డి కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ కబడ్డీ రెఫరీ టెస్ట్‌లో అర్హత సాధించడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని హరికృష్ణ రాజేందర్ రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం తనకు మరింత బాధ్యతను, కబడ్డీ క్రీడకు సేవ చేయాలనే ఉత్సాహాన్ని పెంచిందన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది



తెలంగాణ ప్రత్యేక ఆగస్టు 26 కరీంనగర్

ఈరోజు కరీంనగర్ జిల్లాలోని మహాత్మా నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీమన్నారాయణ స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీ నరసింహ స్వామి వారి యొక్క 22వ అధ్యయన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు 26 ఆగస్టు 2026 బుధవారం రోజున శ్రీ శ్రీ శ్రీ తాపల లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం 12 గంటల 12 నిమిషాలకు అభిజిత్ లగ్నంలో మంచి ముత్యాల తలంబ్రాలతో ఆలయ ప్రధాన అర్చకులు తిరునగర్ విష్ణువర్ధన స్వామి నేతృత్వంలో స్వ యంబు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగినది ఇట్టి కార్యక్రమం కు భక్తులు స్వామివారి కృపకు పాత్రులు అయినారు స్వామి వారి కళ్యాణం అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం జరిగింది ఇందులో శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ కమిటీ వారందరూ పాల్గొని ఉన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్

-కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన దేవులపల్లి యాదగిరి

-కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా

నంగునూరు, ఆగస్టు 26(తెలంగాణ పత్రిక):

ఇటీవల మృతి చెందిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన పలువురు కుటుంబాలను నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి బుధవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన భోజనకారి నాగరాజు, దండు నర్సింహులు, బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందిన అరసం సత్తయ్య, నిద్రలోనే మృతి చెందిన రాగిరు



నరేందర్ కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకున్న దేవులపల్లి యాదగిరి, బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ఆత్మస్థైర్యంతో ఉండాలని సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు



పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు నాయకులు, కార్యకర్తలు తోడుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి మాజీ సర్పంచి చేర్యాల బాలయ్య, గౌరబోయిన సంపత్ కుమార్, రాగుల కనకయ్య, ఐలేని యాదగిరిగౌడ్, కందికట్ల రాజు, దేవులపల్లి ప్రసాద్, ఎండీ అజాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

-పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం అన్నదానం

పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 26.

పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సామాజిక సేవా కార్యకర్త లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ సితాలే రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన వంతుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్మన్ మాట్లాడుతూ..... పోతంగల్ మండలంలోని నూతన లయన్స్ క్లబ్ ఏర్పాటు కోసం కృషి చేసిన యువ నాయకుడు సామాజిక సేవ కార్యకర్త డాక్టర్ సీతాలే రమేష్ అని కొనియాడారు.అతని జన్మదిన పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని అల్పాహారాన్ని ఏర్పాటు చేసినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కోటగిరి ఉమ్మడి



మండలాలలో ఆయన ఎన్నో చేపట్టారని కొనియాడారు. గ్రామాలలో పేద కుటుంబాలకు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ కుటుంబాలకు అంత్యక్రియల కొరకు ఆయన స్నేహితుల చేత, ఆయన వంతుగా ఆర్థిక సాయం అందజేశారని గుర్తు చేశారు. ఆయన జన్మదిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు అన్నదానం అల్పాహారం ఏర్పాటు చేయడం పట్ల చాలా ఆనంద వ్యక్తం చేస్తున్నామన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒకరినొకరు స్వీట్లు



పంచుకున్నారు.ఆయన వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉంటూ సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టాలని దీవించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మాండ్లు విశ్రాంతి ఉపాధ్యాయులు నాగయ్య లక్ష్మణ్ గంగాధర్,గ్రామ పెద్దలు బండారి హన్మాండ్లు సేట్ సంతోష్ పటేల్ పంచ రెడ్డి అనిల్ సత్యనారాయణ శ్రావణ్ పారిశుధ్య కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్



ఓదెల ఆగస్టు 26 తెలంగాణ పత్రిక

15 కోట్లతో ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు. ఆలయంలో 22 వసతి గృహాల నిర్మాణానికి .మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో జరిగే అభివృద్ధి పనులను బుధవారం రోజున దేవాదాయ శాఖ స్థపతి తో కలిసి పరిశీలించిన తదుపరి దాతల సహకారంతో నూతనంగా నిర్మాణాలకు తలపెట్టిన భక్తుల 22 వసతి గృహాల సముదాయానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆలయానికి వచ్చిన ప్రభుత్వ విప్.కు. ఆలయ అధికారులు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించి అనంతరం ఆలయ అధికారులు విప్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేసి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు అనంతరం అభివృద్ధి పనులను పరిశీలించి పలు అభివృద్ధి కార్యక్రమాల పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.1.30 కోట్లతో రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులను చేపట్టినట్టు మరియు రూ.15 కోట్లతో ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. ఇందుకోసం స్థపతితో కలిసి ఆలయ ఆవరణలో పరిశీలించినట్లు తెలిపారు. ఆలయానికి కొత్తగా రాజాగోపురాలు, రాతి శిల్పాలతో ప్రకారం నిర్మించి సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. పర్యాటక శాఖ నుండి మరో 8 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు కానున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య ఏవో బి సదయ్య, నాయకులు ఆకుల మహేందర్. మూల ప్రేమ్ సాగర్ రెడ్డి గోపు నారాయణరెడ్డి. సర్పంచులు. సతీష్ కనకిరెడ్డి గంగిశెట్టి ప్రభాకర్ తంగేళ్ల నరసింహారెడ్డి గుగులోతు నిమ్మ. తోపాటు వివిధ కమిటీ.సభ్యులు, స్థానిక పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు మరియు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్‌పై నిర్వహించే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

-ప్రతి ఓటరు ఓటరు జాబితాను పరిశీలించి అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

కామారెడ్డి, ఆగస్టు 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో గురువారం27న గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభల్లో ముసాయిదా ఓటరు జాబితాను బహిరంగంగా చదివి వినిపించడంతో పాటు, జాబితాలోని వివరాలను ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, నివాసం మారిన ఓటర్ల వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల వివరాలు, గైర్హాజరైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ సభల్లో చదివి వినిపిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు, గ్రామ ప్రజలు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరై ఓటరు జాబితాను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. తమ పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, పేరు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామ సభల్లో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొని నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, అభ్యంతరాల



నమోదు, పరిష్కార విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు మరియు పునరావృత నమోదులను గుర్తించేలా ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కీలకమని, అందువల్ల 27న నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు తప్పనిసరిగా హాజరై ఓటరు జాబితాను పరిశీలించి తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ విజ్ఞప్తి చేశారు.

# సర్ పై గ్రామ సభలను - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ పిలుపు**

కామారెడ్డి, ఆగస్టు 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - సర్ ప్రక్రియలో భాగంగా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లోని గ్రామాలతో పాటు జిల్లా వ్యాప్తంగా రేపు 27న గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్ ప్రక్రియను పారదర్శకంగా, లోపాలు లేకుండా పూర్తి చేయడమే లక్ష్యమని అన్నారు. గ్రామ సభల్లో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను బహిరంగంగా చదివి వినిపిస్తామని పేర్కొన్నారు.

**అదే విధంగా ఈ గ్రామ సభల్లో**

మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, నివాసం మారినవారి - షిఫ్ట్ కేసుల వివరాలు, డబుల్ ఎంట్రీ అయిన ఓటర్ల గుర్తింపు వివరాలు, గైర్హాజరైన ఓటర్ల జాబితాలను చదివి వినిపిస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలను ప్రతి ఓటరు, గ్రామ ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని వి. విక్టర్ కోరారు. తమ పేరులో తప్పులు, చిరునామా మార్పులు లేదా తొలగింపులకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే అక్కడికక్కడే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సభల్లో బి ఎల్ ఎ, బి ఎల్ ఓసూపర్వైజర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బందితో పాటు ఇతర అధికారులు పాల్గొని, నోటీసులు జారీ, విచారణ ప్రక్రియ, అభ్యంతరాల నమోదు విధానం గురించి ప్రజలకు వివరంగా అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో సరైన ఓటర్ జాబితా కీలకమని, అందుకే ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని ఈఆర్వో విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ బాలు కు "వాసవి నవరత్న అవార్డు"

కామారెడ్డి, ఆగస్టు 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రక్తదాన సేవల్లో విశేష కృషి చేస్తున్న కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ బాలుకు "వాసవి నవరత్న అవార్డు"ను ప్రముఖ సామాజిక సేవకులు గంజి రాజమౌళి గుప్త అందజేశారు. డాక్టర్ బాలు 2007 సంవత్సరం నుంచి నిరంతరం రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ, తాను వ్యక్తిగతంగా 84 సార్లు రక్తదానం చేయడంతో పాటు, తలసేమియా బాధిత చిన్నారుల కోసం సుమారు 6,000 యూనిట్ల రక్తాన్ని అందజేశారు. అలాగే ఇప్పటివరకు 25 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేకమందికి సకాలంలో రక్తాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ విశిష్ట సేవలను గుర్తించిన వాసవి ఆర్ట్ థియేటర్స్ చైర్మన్ డాక్టర్ నీల శ్రీధర్ "వాసవి నవరత్న అవార్డు"ను ప్రకటించారు. ఈ అవార్డును ప్రముఖ సామాజిక సేవకులు గంజి రాజమౌళి గుప్త చేతుల మీదుగా డాక్టర్ బాలుకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ నీల శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, "2007 నుంచి రక్తదాన సేవలను కొనసాగిస్తున్నాను. ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు సకాలంలో రక్తాన్ని అందించగలగడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది" అని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా రక్తదాన సేవలను విస్తృతంగా నిర్వహించి, సుమారు 100 యూనిట్ల ప్లాస్మా, 1,000 యూనిట్ల రక్తాన్ని సేకరించి బాధితులకు అందించినట్లు తెలిపారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అత్యవసర సమయంలో రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రత్యేకంగా తలసేమియా బాధిత చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరమవుతుందని, వారి జీవితాంతం రక్తం అవసరమయ్యే పరిస్థితి ఉంటుందని తెలిపారు. అలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు మరింత విస్తృతంగా రక్తదాన శిబిరాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ అని, ఒక వ్యక్తి చేసే రక్తదానం మరొకరి కుటుంబానికి ప్రాణాధారంగా మారుతుందని డాక్టర్ బాలు పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి, అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. తన రక్తదాన సేవలకు సహకరిస్తున్న రక్తదాతలు, శ్రేయోభిలాషులు, వాసవి సంస్థ ప్రతినిధులు, సామాజిక సేవకులు మరియు మీడియా ప్రతినిధులకు డాక్టర్ బాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం" అనే మానవతా సందేశంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆర్చరీ పోటీలు

**-అర్చరి అసోసియేషన్అధ్యక్షులు తీగల తిరుమల గౌడ్**

కామారెడ్డి,ఆగస్టు 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఆగస్టు 29న జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దోమకొండ ఫోర్ట్‌లో ఆర్చరీ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ఆర్చరీ పోటీలను దోమకొండ ఫోర్ట్ మరియు విలేజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించారు. నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో బుధవారం ఆర్చరీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోచ్ ప్రతాప్ దాస్ మాట్లాడుతూ ఇండియన్ రౌండ్ సబ్ జూనియర్ (బాయ్స్) విభాగంలో మొదటి స్థానంలో సుహాస్( బాన్సువాడ ), రెండో స్థానంలో అవినాష్( బాన్సువాడ ) , మూడో స్థానంలో సందీప్( బాన్సువాడ ), బాలికల విభాగంలో మొదటి స్థానంలో అంజలి( బాన్సువాడ ), ద్వితీయ స్థానంలో శ్రావ్య ( బాన్సువాడ ), తృతీయ స్థానంలో దివ్య (బాన్స్వాడ), జూనియర్ బాయ్స్ భాగంలో మొదటి స్థానంలో అరవింద్ ( బాన్సువాడ ), ద్వితీయ స్థానంలో రేహాన్ (దోమకొండ), తృతీయ స్థానంలో రామ్ చరణ్(దోమకొండ ), బాలికలు విభాగంలో మొదటి స్థానంలో శ్రీజ(దోమకొండ), ద్వితీయ స్థానంలో లైలా( బాన్సువాడ ), తృతీయ స్థానంలో అశ్విని ( బాన్సువాడ ) నిలిచారని అన్నారు. రికర్వ్ బాయ్స్ విభాగంలో మొదటి స్థానంలో అనుదీప్ (దోమకొండ), ద్వితీయ స్థానంలో నవీన్ (దోమకొండ), తృతీయ స్థానంలో నితీష్ (దోమకొండ), బాలికలు విభాగం లో మొదటి స్థానంలో ఇందు (దోమకొండ), ద్వితీయ స్థానంలో వర్షిని (దోమకొండ), తృతీయ స్థానంలో నక్షత్ర (దోమకొండ) నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ గౌడ్ -- అధ్యక్షులు, మోహన్ రెడ్డి -- కార్యదర్శి, బాబ్జి గణేష్ అలాగే ఆర్చరీ కోచ్‌లు ప్రతాప్ దాస్ మరియు పీర్యా నాయక్ పాల్గొని పోటీల నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించారు. యువతలో క్రీడాస్ఫూర్తి, ఏకాగ్రత, క్రమశిక్షణ మరియు ప్రతిభను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్చరీ పోటీలను నిర్వహించారు.

# పిట్ట కథలతో పొట్ట పోసుకుంటున్న పిట్టల దొర

తెలంగాణ పత్రిక ప్రతినిధి



కాలంతో పాటు అంతరించిపోతున్న గ్రామీణ కళారూపాల్లో పిట్టల దొర వేషం ఒకటి. ఖమ్మం జిల్లా సత్యనారాయణపురం గ్రామానికి చెందిన నాగరాజు తాతముత్తాతల నుంచి వచ్చిన ఈ వారసత్వ కళను కొనసాగిస్తూ, ఊరూరా తిరిగి పిట్ట కథలతో ప్రజలను అలరిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దొరలకే దొర.. పిట్టల దొర! ఉన్నది లేనిది ఉన్నట్టుగా చెబుతూ.. ఊరూరా తిరుగుతూ పిట్ట కథలతో ప్రజలను అలరించే కళాకారుడు. వినే వారు దొరికితే చాలు.. గంటల తరబడి ఊరి చరిత్రలు, పాత జ్ఞాపకాలు, సామాజిక అంశాలను తనదైన శైలిలో కథలుగా అల్లేస్తాడు. అతడే పిట్టల దొర. కాలగర్భంలో కలిసిపోతున్న ఎన్నో గ్రామీణ కళారూపాల్లో పిట్టల దొర వేషధారణ కూడా ఒకటి. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ పొందిన ఈ కళ ఇప్పుడు అరుదుగా కనిపిస్తోంది. అయినప్పటికీ, తాతముత్తాతల నుంచి వచ్చిన ఆ వారసత్వ కళను నమ్ముకుని ఇప్పటికీ ప్రజలను నవ్విస్తూ, ఆలోచింపజేస్తూ జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి ఉన్నాడు. అతడే వెరైటీ పిట్టల దొర నాగరాజు. ఎవరు ఈ పిట్టల దొర.. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన నాగరాజు అంటే అక్కడి ప్రజలకు సుపరిచితుడు. అయితే అతడిని నాగరాజు అని కంటే.. పిట్టల దొర నాగరాజు అని పిలిస్తేనే వెంటనే గుర్తుపడతారు. తాతముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ కళను వృత్తిగా స్వీకరించిన నాగరాజు.. ప్రత్యేకమైన వేషధారణతో ఊరూరా తిరుగుతూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. ఊరి చరిత్రలను కథలుగా చెబుతూ, పిట్ట కథలతో నవ్వులు పూయిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నాడు. కథ చెప్పడం, సందర్భానుసారంగా మాటలు కలపడం, సమాజంలోని పరిస్థితులను తనదైన హాస్యంతో చూపించడం అతడికి వెన్నతో పెట్టిన విద్య. తండ్రి నుంచి నేర్చుకున్న కళ చిన్నప్పటి నుంచే తండ్రి వృత్తిని చూస్తూ పెరిగిన నాగరాజు.. ఆ కళనే తన జీవనాధారంగా మార్చుకున్నాడు. తండ్రి నుంచి నేర్చుకున్న పిట్టల దొర కళను దైవంగా భావించి, అదే మార్గంలో తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. పూర్వకాల పద్ధతులు, సంప్రదాయాలు, గ్రామీణ జీవనం.. నేటి సమాజంలో జరుగుతున్న మార్పులను కలిపి పిట్ట కథల రూపంలో చెబుతూ ప్రజలను ఆకట్టుకుంటున్నాడు. తన మాటల్లో హాస్యం ఉంటుంది.. సందేశం ఉంటుంది.. గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టే ప్రయత్నం కూడా ఉంటుంది. అందుకే చూసిన వారు, విన్నవారు శభాష్ పిట్టల దొర అంటూ నాగరాజును అభినందిస్తుంటారు పిట్టల దొరే జీవనాధారం నాగరాజుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. తన తండ్రి నుంచి వారసత్వంగా నేర్చుకున్న ఈ కళనే వృత్తిగా స్వీకరించి, పిట్టల దొర అవతారంతోనే తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని నాగరాజు ఆనందంగా చెబుతున్నాడు. కాలం మారుతున్న కొద్దీ అనేక గ్రామీణ కళలు అంతరించిపోతున్నాయి. కొత్తతరం ఆధునిక వినోదాల వైపు అడుగులు వేస్తున్న ఈ రోజుల్లోనూ.. పాతకాలపు సంప్రదాయాలు, కట్టుబాట్లు, గ్రామీణ సంస్కృతిని ప్రజలకు గుర్తు చేస్తూ నాగరాజు తన కళను కొనసాగిస్తున్నాడు. ప్రత్యేకమైన వేషధారణతో ఊరూరా తిరుగుతూ.. ఉన్నది లేనిది ఉన్నట్టుగా చెబుతూ.. పిట్ట కథలతో నలుగురిని నవ్విస్తూ.. తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు ఈ పిట్టల దొర. ఏది ఏమైనా.. ఈ ఆధునిక కాలంలో కూడా పాతకాలపు గ్రామీణ కళను సజీవంగా ఉంచుతూ, పిట్టల దొర వేషంలో ఊరూరా తిరిగి ప్రజలను అలరించడం నిజంగా విశేషమే

# రాష్ట్రస్థాయి అత్యా పత్య క్రీడలకు ఎంపికైన ఎల్ ఎం డి కాలనీ విద్యార్థులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26 కరీంనగర్

కరీంనగర్ జిల్లాలోనీ అన్ని మండలాల్లోని హై స్కూల్స్ లో చదువుతున్న విద్యార్థులు ఈరోజు అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన జూనియర్ బాల బాలికల రాష్ట్ర స్థాయి పోటీ లకు నిర్వహించగా అందులో గెలుపొందిన ఎల్ఎండి కాలనీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే అథ్యా పత్య పోటీలకు ఎంపిక కావడం జరిగినది ఈ ప్రోగ్రాం జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎల్ బంసిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఇందులో వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది.

# సర్ తదుపరి ప్రక్రియపై నేడు గ్రామసభలు

**-డిసిసి అధ్యక్షులు ఎల్లే మల్లికార్జున్**

కామారెడ్డి ,ఆగస్టు 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా సర్ తదుపరి ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తెలిపారు. ఈ గ్రామసభల్లో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సర్ తదుపరి ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామసభలకు గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఐకెపి, వివో లు, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తప్పనిసరిగా హాజరై గ్రామసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సర్ హియరింగ్ సమయంలో బి ఎల్ ఎ, బి ఎల్ ఓ గ్రామ సర్పంచ్, గ్రామ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు మరియు మండల సీనియర్ నాయకులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే సంబంధిత ఎమ్మార్వో అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి గ్రామసభలకు తప్పక హాజరుకావాలి.

# కమాన్ నిర్మాణానికి భూమి పూజ



కామారెడ్డి ,ఆగస్టు 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి గుడి వద్ద కమాన్ కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శివార్ రామ్ రెడ్డి పల్లి సర్పంచ్ ధరణి లక్ష్మి శ్రీనివాస్, బీబీపేట్ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయినాథ్ వివిధ గ్రామాల సర్పంచ్ను మాజీ సర్పంచులు ,మాజీ ఎంపిటిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక ఇంట్లో నుంచి వెళ్లిపోయిన వ్యక్తి

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 26, తెలంగాణ పత్రిక.



వ్యక్తి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన గుల్ల నవీన్ కుమార్ (29) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. గ్రామానికి చెందిన జ్యోతి అనురాధ అను వీరిద్దరూ అక్క చెల్లెలు వీరు బిజినెస్ చేస్తున్న నవీన్ కుమార్ కు అప్పు ఇచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం లో నవీన్ కుమార్ లాస్ కావడంతో అప్పు తిరిగి చెల్లించలేకపోయాడు. అప్పు ఇచ్చిన వారికి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు కొంత మొత్తంలో అప్పు చెల్లించారు అంతేకాకుండా బ్యాంకులో గోల్డ్ కుదువ పెట్టి తెచ్చిన డబ్బులను నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు బ్యాంకులో గోల్డ్ ని కూడ విడిపింపగా కొద్ది మొత్తంలో ఇంకా నవీన్ కుమార్ చెల్లించాల్సి ఉండగా వాటి నిమిత్తం జ్యోతి నవీన్ కు ఫోన్ కాల్ చేసి అడగగా డబ్బులు లేవని చెప్పి అదే బాధతో తన ఫోన్ ఇంట్లోనే పెట్టి బయటకు వెళ్తున్నాను అని చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవడంతో నవీన్ కుమార్ కోసం చుట్టుప్రక్కల ప్రాంతాలలో వెతికిన బంధువులను సంప్రదించిన ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించిన్నట్లు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

## ఆగస్టు 31న మాలల చలో సెక్రటేరియట్ ముట్టడి విజయవంతం చేయండి

**-జిల్లా మాలల ఐక్యవేదిక నాయకులు**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26

ఎస్సీ వర్గీకరణ అనంతరం మాలలు మాల అనుబంధ కులాలకు విద్య ఉద్యోగాలు పదోన్నతుల్లో అన్యాయంను నిరసిస్తూ ఎస్సీ రోస్టర్ విధానాన్ని తక్షణమే సవరించకపోతే ఈనెల ఆగస్టు 31న మాలల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని పిలుపునిస్తూ గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాల మాలలు మాల ఉప కులాలు విద్యార్థులు యువతి యువకులు అన్ని గ్రామాల నుండి తరలిరావాలని సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా మాలల ఐక్యవేదిక నాయకులు ఎగదండి స్వామి బండ రమేష్ రెడ్డిమల్ల రాజ నర్సు ఎడబోయిన రాజు మల్యాల రాజ్ వీర్ తదితరులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు పాపన్నపేట మండల అధ్యక్ష,కార్యదర్శులుగా

**-పంతులురాజు,దాసరిసురేష్**

పాపన్నపేట, ఆగస్టు 26:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పి ఆర్ టి యు అధ్యక్ష, కార్యదర్శులుగా పంతులు రాజు ,దాసరి సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సాయంత్రం ప్రాథమికోన్నత పాఠశాల ఎల్లాపూర్ లో ఏర్పాటుచేసిన మండల పి ఆర్ టి యు సర్వసభ్య సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షులుగా సంతోష్ కుమార్, ఫసియోద్దీన్, మహిళ అసోసియేట్ అధ్యక్షులుగా స్వరూపారాణి, లక్ష్మి, ఉపాధ్యక్షులుగా సిద్దయ్య, నాగేశ్వర్, మహిళా ఉపాధ్యక్షులుగా శ్రావణి, అశ్విని, కార్యదర్శులుగా సురేష్, నవీన్ కుమార్, మహిళా కార్యదర్శులుగా చంద్రకళ, శ్రావణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల కు రావాల్సిన పెండింగ్ బకాయిలు, డిఏలు ,పిఆర్సి వెంటనే ప్రకటించాలని సిపిఎస్ ను రద్దు చేయాలని, జీవో నెంబర్ 25న రద్దుచేసి ప్రాథమిక తరగతులకు తరగతి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 1న పి ఆర్ టి యు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సతీష్ రావు, సామ్యా నాయక్ సంఘ పెద్దలు వెంకట్రాంరెడ్డి ,సుంకరి కృష్ణ , సబ్బని శ్రీనివాస్, మహేష్, తాళ్ల శ్రీనివాస్, అంజనా చారి, భవాని ప్రసాద్, సతీష్ గౌడ్, ప్రభాకర్ రావు, పోచయ్య, రాజయ్య, ప్రవీణ్, రాఘవేందర్, టేక్మాల్ అధ్యక్షులు అమీరుద్దీన్, మెదక్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారులుగా భీమ్లా నాయక్ రాఘవేందర్ లు వ్యవహరించారు.



దాసరి సురేష్ ప్రధాన కార్యదర్శి



పంతులు రాజు అధ్యక్షులు

## లక్షలు కాదు కోట్ల కిలోలు 24 గంటల్లో భారతీయులు ఎంత చక్కెర తింటారో తెలిస్తే బిత్తరపోవాల్సిందే...

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఉదయం లేవగానే వేడివేడి టీ నుంచి రాత్రి పడుకునే ముందు తినే స్వీట్ వరకు.. చక్కెర లేని రోజును భారతీయులు ఊహించలేరు. పండుగలు, సంబరాలు మాత్రమే కాదు, మన దైనందిన జీవితంలో స్వీట్ అనేది ఒక అంతర్భాగంగా మారిపోయింది. అయితే భారతీయులు కేవలం 24 గంటల్లోనే ఎంత మొత్తంలో చక్కెరను లాగించేస్తున్నారో తెలిస్తే ఎవరైనా నివ్వెరపోవాల్సిందే. ఆ తియ్యటి అలవాటు వెనుక దాగి ఉన్న చేదు నిజాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గణాంకాల ప్రకారం భారత్ ఏటా 28 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా చక్కెరను వినియోగిస్తుంది. దీని ప్రకారం దేశంలో రోజుకు సుమారు 75,000 నుంచి 80 వేల మెట్రిక్ టన్నుల (75 నుండి 80 మిలియన్ కిలోలు) చక్కెర ఖర్చవుతుంది. సగటున లెక్కగడితే ప్రతి పౌరుడు రోజుకు దాదాపు 50 నుంచి 60 గ్రాముల చక్కెరను తీసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. మనం ఈ చక్కెరను ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆహారంలో చేర్చుకుంటున్నాము. ఇంట్లో తయారుచేసే టీ, పాలు, మిఠాయిల ద్వారా నేరుగా చక్కెర శరీరంలోకి చేరుతుండగా.. కూల్ డ్రింకులు, ప్యాక్ చేసిన జ్యూస్‌లు, బిస్కెట్లు, కేకులు, సాస్‌లు, రెడీ టు ఈట్ స్నాక్స్ ద్వారా పరోక్ష చక్కెర భారీ మొత్తంలో శరీరంలోకి చేరుతుందిప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం.. ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి రోజుకు గరిష్టంగా 25 గ్రాములకుమించి చక్కెర తీసుకోకూడదు. కానీ భారతీయ ఆహారపు అలవాట్లు, రోజువారీ వినియోగం వల్ల చాలామంది సిఫార్సు చేసిన పరిమితి కంటే రెట్టింపు మోతాదులో చక్కెరను రోజూ తీసుకుంటున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో జీవనశైలి మార్పులు, ప్రాసెస్ చేసిన, జంక్ ఫుడ్ వినియోగం పెరగడం దీనికి ప్రధాన కారణం. ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో దాగి ఉండే హిడెన్ షుగర్ వల్ల ప్రజలు తమకు తెలియకుండానే మోతాదుకు మించి చక్కెరను పొందుతున్నారు.ఈ అధిక వినియోగం దేశ ప్రజారోగ్యానికి పెను ముప్పుగా పరిణమిస్తుంది. భారత్ ప్రపంచ డయాబెటిస్ రాజధానిగా మారడానికి ఇది ప్రధాన కారణం. అధిక చక్కెర కేవలం టైప్ 2 మధుమేహానికి మాత్రమే కాక ఊబకాయం, ఫ్యాటీ లివర్, గుండె జబ్బులు, అధిక రక్తపోటు, దంత క్షయం వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు

## కామారెడ్డి లో జిల్లా ఏఐటీయూసీ మహాసభలు

కామారెడ్డి ,ఆగస్టు 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రం లోటరీ క్లబ్లో మహాసభలకు ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ హాజరై కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వము సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామని మున్సిపల్ ఇతర రంగా కార్మికుల సమస్యలు ఏవున్న పరిష్కార దిశగా ముందుకెళ్తామని అదేవిధంగా కామ్రేడ్ నరసింహారెడ్డి విగ్రహానికి నిర్మించాలని దానికి సహాయ సహకారాలు అందిస్తామని రెండో స్టేషన్లో మాట్లాడడం జరిగింది కామారెడ్డి పరిధిలో మున్సిపల్ కావచ్చు ఇతర రంగాలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తమ తెలియని సమస్యలపై నిరంతరం పరిష్కారానికి కార్మికుల పక్షాన నిలబడతారని ఆమె నాలుగోవ 4 వ జిల్లా మహాసభలో ఆమె హామీ ఇవ్వడం జరిగింది హామీ ఇచ్చిన కార్మికులు సంతోషంగా సన్మానించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పనిభారం డ్రైవర్ల సమస్య పిఆర్సి. లాంటి అనేక సమస్యలు పరిష్కారానికి ముందుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి. ఎస్ బాలరాజు కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శ ఏఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి. వై ఓమయ్య. కామారెడ్డి జిల్లా ఇంచార్జ్. ఏఐటీయూసీ గారు. నాలుగో మహాసభలు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కామారెడ్డి జిల్లా చైర్మన్ ఉప్ప ఉమారాణి శ్రీనివాస్ కి నాలుగో మహాసభలకు వచ్చి విజయవంతం చేసిన వారికి ప్రత్యేకంగా జిల్లా కమిటీ తరఫున విప్లవ అభివందనాలు తెలియజేస్తాను భవిష్యత్తులో కార్మికులకు కావలసిన చట్టాలకు కలిసే వేతనాలకు పెరిగిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలను రైతు చట్టాలను అన్ని రంగాలను ప్రైవేటుకరించిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలను ప్రజాసంఘాలలో రాజకీయ పార్టీలను కలిసి ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆమె మహాసభల సందర్భంగా అన్నారు అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎస్ బాలరాజు గారు జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి వై ఉమయ్య కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ నూతన కమిటీని ప్రకటించడం రెండో సెక్షన్లో జరిగింది..




నూతన కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కమిటీ ప్రకటించడం జరిగింది జిల్లా అధ్యక్షులు గౌరవ అధ్యక్షులుగా. పి బాలరాజు. ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులుగా బి . బాల్రాజ్ ప్రధాన కార్యదర్శిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా. ఎల్. దశరథ్. జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎం లక్ష్మణ్. ఎండి ఖదీర్ సునీత. ఆముదాల గంగాధర్జిల్లా ఉపాధ్యక్షులుగా సిహెచ్ భీమ్రామ్ దుబాస్ రాములు రాజిరెడ్డిఆర్ లక్ష్మణ్జిల్లా కోశాధికారిగా. ఎండి రఫీ. కార్యవర్గ సభ్యులుగా 26 మందితో ఏఐటీయూసీ జిల్లా నూతన జిల్లా కమిటీని రాష్ట్ర నాయకత్వం రెండవ రోజు ప్రకటించడం జరిగింది అదేవిధంగా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడాలని కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చినటువంటి కార్మిక వ్యతిరేక కోడ్లను బిజెపి ప్రభుత్వం వెనక తీసుకోవాలని కనీసం మనిషి బతకడానికి సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26000 ఇవ్వాలని పిఎపిఎస్ఐ పని భద్రత అన్ని రంగాల్లో కల్పించాలని ప్రైవేటీకరించిన బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే రవాణా రంగాలను ఉపసంహరించుకోవాలని పెంచిన నిత్యవసర ధరలను తగ్గించాలని సమరాపనికి సమన వేతన వివరాలు కార్మికుల సమగ్రమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను కార్మికులకు ప్రజలకు నెరవేర్చాలని విదేశీయులు ఉన్నటువంటి తలదానాన్ని తీసుకొచ్చి ప్రతి కార్మికుల అకౌంట్లో వేస్తానన్న డబ్బులను నరేంద్ర మోడీ ప్రభుత్వం వేయడంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నారని అదేవిధంగా కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు రుణమాఫీ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని రైతులకు కలిస గిట్టుబాటు ధర పండించిన పంటలకు ధర ఎరువుల ధరలు పండించిన పంట ధరలు అయినా పండించిన పంటకు గిటుదరగల పిలిచారని విమాసభలో తీర్మానాలు చేయడం జరిగింది కార్మిక రంగాన్ని పెరిగిన ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు జోగు ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని నేను ఎడల భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యతని అదేవిధంగా రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని కార్మికులు పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలకు వెళితే నాణ్యతలేని భోజనం మధ్యాహ్న భోజనం ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని పెరిగిన ధరలు అనుగుణంగా వారికి ధరలు పెంచాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల 44 కోట్లను నాలుగు కోట్లుగా చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు వారన్నారు ఈ నూతన కమిటీని. ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా పి బాలరాజు జిల్లా అధ్యక్షులుగా బి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా. ఎల్ దశరథ్ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శులుగా సునీత . జి రాజిరెడ్డి. ఎం లక్ష్మణ్ జిల్లా . అనుముల గంగాధర్. వారు ఎండి ఖదీర్ కార్యదర్శులుగా. ఉపాధ్యక్షులుగా దుబాస్ రాములు. సిహెచ్ భీమ్. బాజీ సునీత విజయలక్ష్మి.. కె. శ్రీనివాస్ జిల్లా కోశాధికారుగా ఎండి . రఫిక్. కార్యవర్గ సభ్యులుగా కౌన్సిల్ ప్రకటించడం జరిగింది........ నూతనంగా ఎన్నికైన ఏఐటీయూసీ నాయకులు భవిష్యత్తులో కార్మికుల పట్ల అన్ని సంఘాలను కలుపుకొని ముందుకెళ్లాలని అనేక తీర్మానాలు చేయడం జరిగింది కామారెడ్డి కౌన్సిల్ 24 మందితో కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు.

## ఏది పడితే అది వద్దు.. కోడి కాళ్లను ఇలా ఒక్కసారి తిని చూడండి.. ఆ రోగాల మాటే ఉండదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆదివారం వచ్చిందంటే నాన్‌వెజ్ ప్రియులకు పండగే..! చికెన్, మటన్, ఫిష్‌తో రకరకాల వంటకాలు చేసుకుని ఇష్టంగా తింటుంటారు. అయితే ఈసారి రెగ్యులర్ చికెన్‌కు బదులుగా కోడి కాళ్ల రోస్ట్ ట్రై చేయండి. కొల్లాజెన్, ప్రొటీన్లు, జెలాటిన్ వంటి పోషకాలు ఉండే కోడి కాళ్లను మసాలాలతో దట్టించి రుచికరంగా రోస్ట్ చేసుకోవచ్చు. అన్నం, చపాతీల్లోకి అదిరిపోయే ఈ స్పైసీ కోడి కాళ్ల రోస్ట్‌ను ఇంట్లోనే సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం ఆదివారం వచ్చిందంటే చాలు నాన్‌వెజ్ ప్రియులు చికెన్, మటన్, ఫిష్ ను ఇష్టంగా కొనుగోలు చేసి.. వండుకుని తింటారు. కర్రీ, ఫ్రై అలాగే పలు రకాల పద్ధతుల్లో వంటలను వండుకుంటారు.. అయితే.. చాలా మంది కోడిమాంసం (చికెన్) ను ఇష్టంగా తింటారు. అయితే.. కోడి మాంసం వలె.. కోడి కాళ్లల్లో కూడా అద్భుతమైన పోషకాలు దాగున్నాయి.. కోడి కాళ్లలో (కోడి పాదాలు) కొల్లాజెన్, ప్రొటీన్లు, జెలాటిన్ పుష్కలంగా ఉంటాయి. వీటిని సూప్ రూపంలో లేదా కర్రీ, రోస్ట్ లాగా వండుకుని తినొచ్చు.. అయితే.. కోడి కాళ్లల్లోని పోషకాలు.. కీళ్ల నొప్పులు తగ్గించడంతోపాటు చర్మం కాంతివంతంగా మారేలా చేస్తాయని.. అలాగే ఎముకలు బలంగా మారేలా చేస్తాయని పేర్కొంటున్నారు డైటీషియన్లు.. వీటితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయంటున్నారు. అయితే.. కోడి కాళ్ళ రోస్ట్ తింటే.. ఆ టేస్టే వేరు.. ముఖ్యంగా కోడి కాళ్ళను వేయించి, సుగంధభరితమైన మసాలాలతో దట్టించి తయారుచేసే ఈ అద్భుతమైన వంటకం.. ఎప్పుడైనా ఒక అదనపు ఆకర్షణగా నిలుస్తుందికోడి కాళ్ళ రోస్ట్‌కు కావాల్సిన పదార్థాలు: కోడి కాళ్ళు, పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, నూనె (వేయించడానికి సరిపడా), ఉల్లిపాయలు (సన్నగా తరిగినవి), పచ్చిమిర్చి (మధ్యకు చీల్చినవి), కరివేపాకు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, మిరియాల పొడి, నిమ్మరసం, కొత్తిమీర (చివరగా అలంకరణకు) తయారీ విధానం: మొదటి దశ -- మ్యారినేషన్: ముందుగా కోడి కాళ్ళను శుభ్రంగా కడిగి, వాటికి అక్కడక్కడ గాట్లు పెట్టుకోవాలి. ఒక గిన్నెలో కోడి కాళ్ళు తీసుకుని, తగినంత పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు వేసి, చేతులతో బాగా కలిపి కాళ్ళకు మసాలా దట్టించాలి. దీనిని కొంత సమయం పక్కన పెట్టుకోవాలి.రెండో దశ -- వేయించడం: ఒక మందపాటి మూకుడు లేదా కడాయిని పొయ్యి మీద పెట్టి, అందులో ఫ్రై కోసం కొంచెం ఎక్కువగానే నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడెక్కాక, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, మధ్యకు చీల్చిన పచ్చిమిర్చి, కరివేపాకు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించుకోవాలి. మూడో దశ -- మగ్గించడం: వేగిన ఉల్లిపాయ మిశ్రమంలో ముందుగా మసాలా పట్టించి పెట్టుకున్న కోడి కాళ్ళను వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు మూత పెట్టి,



మంటను చిన్నదిగా చేసి సుమారు పదిహేను నిమిషాల పాటు కోడి కాళ్ళను మగ్గనివ్వాలి. దీనివల్ల కాళ్ళు సగానికి పైగా ఉడుకుతాయి. మసాలాలు కలపడం: పదిహేను నిమిషాల తర్వాత మూత తీసి, తగినంత కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, మిరియాల పొడి వేసి కోడి కాళ్ళకు పట్టేలా బాగా కలుపుకోవాలి. మళ్ళీ మూత పెట్టి, మంటను మరింత తగ్గించి, మరో ఐదు నిమిషాల పాటు మసాలాలు కోడి కాళ్ళకు బాగా పట్టేలా ఉడికించుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత పొయ్యి కట్టేసి, మూత తీసి, తాజాగా పిండిన నిమ్మరసం వేసి కలుపుకోవాలి. చివరగా సన్నగా తరిగిన కొత్తిమీరతో అలంకరించి ఒక సర్వింగ్ ప్లేట్‌లోకి తీసుకుంటే రుచికరమైన కోడి కాళ్ళ రోస్ట్ సిద్ధంగా ఉంటుంది. ఇది అన్నంలోకి చపాతీల్లోకి అద్భుతంగా ఉంటుంది.

# కల్తీ కాలంలో కమ్మని పల్లె.. పుట్టినప్పటి నుంచి ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనని ఏకైక గ్రామం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పాలు కావాలంటే షాపుకెళ్లాల్సిన అవసరం లేదు.. పాల ప్యాకెట్ కొనాల్సిన పని అసలుకే లేదు.. ఇంట్లోనే స్వచ్ఛమైన పాలు. ఇదేదో పాతకాలపు కథ అనుకుంటే పొరపాటే. ఆధునిక కాలంలోనూ ఓ గ్రామం తమ పాత సంప్రదాయన్ని కొనసాగిస్తోంది. అక్కడ పాలు వ్యాపారం కాదు. పంచుకునే ప్రేమ. ఆ ఊరిలో పశువులు పశువుల కొట్టంలోనే ఉండవు.. ఇళ్లలో కుటుంబ సభ్యుల్లా తిరుగుతాయి. వాటి పేడ, మూత్రం కూడా వృథా కాదు.. పంటలకు సేంద్రియ ఎరువుగా మారిపోతుంది. ఆ గ్రామం ఎక్కడు ందో తెలుసుకోవాలంటే అడవుల జిల్లా ఆదిలాబాద్ కు వెళ్లాల్సిందేఆదిలాబాద్ జిల్లా గ్రామీణ మండలం అల్లికోరి పంచాయతీలోని పొట్టంలొద్ది మారుమూల కుగ్రామం. సుమారు 50 కుటుంబాలు ఈ గ్రామంలో నివసిస్తున్నాయి. కానీ ఈ చిన్న గ్రామంలో ఏకంగా 250కి పైగా పశువులు, మేకలు ఉన్నాయి. వాటిని గ్రామస్థులు కేవలం జీవాలుగా మాత్రమే చూడరు. తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారు. ప్రతిరోజూ పశువులను మేతకు తీసుకెళ్లేందుకు గ్రామమంతా కలిసి ముగ్గురు కాపరులను ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం పశువులు మేతకు వెళ్లడం.. సాయంత్రం తిరిగి గ్రామానికి చేరుకోవడం అక్కడ నిత్యకృత్యం. పశువుల పెంపకం విషయంలో గ్రామస్థులు తీసుకునే శ్రద్ధ చూస్తే.. నిజంగానే ఇది 'పశుసంపదను కంటికిరెప్పలా కాపాడుకునే ఊరు' అనిపించకమానదు ఇక్కడ పాలు అమ్మరు.. పంచుతారు ఈ గ్రామానికి అసలు ప్రత్యేకత ఇక్కడే మొదలవుతుంది. పశువుల నుంచి ఎంత పాలు వచ్చినా వాటిని పాల కేంద్రాలకు తీసుకెళ్లరు. మార్కెట్‌లో విక్రయించరు. పాల వ్యాపారం అనే మాటే ఈ గ్రామంలో కనిపించదు. ఒకరి ఇంట్లో పాలు ఎక్కువగా ఉంటే.. అవసరమైన వారికి ఇస్తారు. మరో ఇంట్లో పాలు ఎక్కువైతే ఇంకొకరికి పంచుతారు. ఇలా గ్రామంలోనే పాలు ఇచ్చిపుచ్చుకుంటారు. అందుకే గ్రామస్థుల మాటల్లో.. మా ఊర్లో పాలు అమ్మకం కాదు.. ఆప్యాయత అంటారుతాజా వార్తలు, ఎంటర్టైన్మెంట్, క్రికెట్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, లైఫ్ స్టైల్, ఫోటోలు, బిజినెస్, వెబ్ స్టోరీస్, షార్ట్ వీడియోస్, జాతీయం, ట్రెండింగ్, హెల్త్, క్రైమ్, ఆధ్యాత్మికం, పాలిటిక్స్, ఉద్యోగాలు, జ్యోతిష్యం, టెక్నాలజీ, టాక్సిక్ వాతావరణం, వీడియోలు, అంతర్జాతీయం, వంట గ్యాస్, బంగారం, వెండి,ప్రభాస్, జూ. ఎన్టీఆర్, రామ్ చరణ్, చంద్రబాబు నాయుడు ,రేవంత్ రెడ్డి, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ ,కేసీఆర్, వై ఎస్ జగన్

**కల్తీ కాలంలో కమ్మని పల్లె.. పుట్టినప్పటి నుంచి ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనని ఏకైక గ్రామం!**

పాలు కావాలంటే షాపుకెళ్లాల్సిన అవసరం లేదు.. పాల ప్యాకెట్ కొనాల్సిన పని అసలుకే లేదు.. ఇంట్లోనే స్వచ్ఛమైన పాలు. ఇదేదో పాతకాలపు కథ అనుకుంటే పొరపాటే. ఆధునిక



కాలంలోనూ ఓ గ్రామం తమ పాత సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. అక్కడ పాలు వ్యాపారం కాదు. పంచుకునే ప్రేమ. ఆ ఊరిలో పశువులు పశువుల కొట్టంలోనే ఉండవు.. ఇళ్లలో కుటుంబ సభ్యుల్లా తిరుగుతాయి. వాటి పేడ, మూత్రం కూడా వృథా కాదు.. పంటలకు సేంద్రియ ఎరువుగా మారిపోతుంది. ఆ గ్రామం ఎక్కడుందో తెలుసుకోవాలంటే అడవుల జిల్లా ఆదిలాబాద్ కు వెళ్లాల్సిందే

**కల్తీ కాలంలో కమ్మని పల్లె.. పుట్టినప్పటి నుంచి ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనని ఏకైక గ్రామం!**

ఆదిలాబాద్ జిల్లా గ్రామీణ మండలం అల్లికోరి పంచాయతీలోని పొట్టంలొద్ది మారుమూల కుగ్రామం. సుమారు 50 కుటుంబాలు ఈ గ్రామంలో నివసిస్తున్నాయి. కానీ ఈ చిన్న గ్రామంలో ఏకంగా 250కి పైగా పశువులు, మేకలు ఉన్నాయి. వాటిని గ్రామస్థులు కేవలం జీవాలుగా మాత్రమే చూడరు. తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారు. ప్రతిరోజూ పశువులను మేతకు తీసుకెళ్లేందుకు గ్రామమంతా కలిసి ముగ్గురు కాపరులను ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం పశువులు మేతకు వెళ్లడం.. సాయంత్రం తిరిగి గ్రామానికి చేరుకోవడం అక్కడ నిత్యకృత్యం. పశువుల పెంపకం విషయంలో గ్రామస్థులు తీసుకునే శ్రద్ధ చూస్తే.. నిజంగానే ఇది 'పశుసంపదను కంటికిరెప్పలా కాపాడుకునే ఊరు' అనిపించకమానదు ఇక్కడ పాలు అమ్మరు.. పంచుతారు ఈ గ్రామానికి అసలు ప్రత్యేకత ఇక్కడే మొదలవుతుంది. పశువుల నుంచి ఎంత పాలు వచ్చినా వాటిని పాల కేంద్రాలకు తీసుకెళ్లరు. మార్కెట్‌లో విక్రయించరు. పాల వ్యాపారం అనే మాటే ఈ గ్రామంలో కనిపించదు. ఒకరి ఇంట్లో పాలు ఎక్కువగా ఉంటే.. అవసరమైన వారికి ఇస్తారు. మరో ఇంట్లో పాలు ఎక్కువైతే ఇంకొకరికి పంచుతారు. ఇలా గ్రామంలోనే పాలు ఇచ్చిపుచ్చుకుంటారు. అందుకే గ్రామస్థుల మాటల్లో.. మా ఊర్లో పాలు అమ్మకం కాదు.. ఆప్యాయత అంటారు. ఊరు పుట్టినప్పటి నుండి ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనలేదట ప్రస్తుతం పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి ఇంటికీ పాల ప్యాకెట్లు చేరుతున్నాయి. అత్యవసర సమయంలో ఆ ప్యాకెట్లే దిక్కవుతున్నాయి. కానీ పొట్టంలొద్ది గ్రామంలో పరిస్థితి పూర్తిగా భిన్నం. "ఇప్పటివరకు ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనుక్కోలేదు" అని గ్రామస్థులు చెబుతున్నారు. ఎందుకంటే వారికి కావాల్సిన పాలు వారి ఇళ్లలోనే ఉన్నాయి. అవి ఎక్కడి నుంచి వచ్చాయో తెలుసు.. ఎలా పెంచిన పశువులవో తెలుసు.. కల్తీ భయం లేదు. పేడ కూడా విలువైనదే ఈ గ్రామస్థుల జీవన విధానంలో మరో ఆసక్తికరమైన అంశం ఉంది. పశువుల పేడ, మూత్రాన్ని వృథాగా పారబోసరు. వాటితో సేంద్రియ ఎరువులు తయారు చేసుకుని వ్యవసాయంలో ఉపయోగిస్తున్నారు. దీంతో రసాయన ఎరువుల వినియోగం కూడా చాలా తక్కువగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. అంటే.. పశువుల నుంచి పాలు మాత్రమే కాదు.. పంటలకు ఎరువు కూడా. కల్తీ పాల కాలంలో.. స్వచ్ఛతకు చిరునామా ప్రస్తుతం పాలలో కల్తీపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నీరు, పిండి పదార్థాలు, డిటర్జెంట్లు, యూరియా వంటి పదార్థాలతో పాలను కల్తీ చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కానీ పొట్టంలొద్ది గ్రామస్థులకు ఆ భయం లేదు. ఎందుకంటే వారి పాలు.. వారి పశువుల నుంచే వస్తాయి. పాల ప్యాకెట్‌పై ఏ కంపెనీ పేరు ఉందో వారికి తెలియకపోయినా.. ఆ పాలు ఇచ్చిన ఆవు లేదా గేదె ఎవరిదో మాత్రం తెలుసు. అందుకే ఈ గ్రామం నేటి కాలంలోనూ స్వచ్ఛమైన జీవన విధానానికి ఓ చిన్న ఉదాహరణగా నిలుస్తోంది. ప్యాకెట్ పాల యుగంలో.. పంచుకునే పాల సంస్కృతి ఒకవైపు పాలు కొనుక్కునే ప్రపంచం.. మరోవైపు పాలు పంచుకునే ఈ పల్లె. ఒకవైపు పశువులను కేవలం ఆదాయ వనరుగా చూసే విధానం.. మరోవైపు వాటిని కుటుంబ సభ్యులుగా భావించే మనస్తత్వం. పశువులను ప్రేమిస్తే అవి పాలు ఇస్తాయి.. పాలను పంచుకుంటే ఆప్యాయత పెరుగుతుంది.. పేడను భూమికి ఇస్తే పంట తిరిగి పుడుతుంది. ఇదే పొట్టంలొద్ది గ్రామం చెబుతున్న సందేశం. పాల ప్యాకెట్‌కు దూరంగా.. కల్తీకి ఆమడ దూరంగా.. పశుసంపదకు దగ్గరగా.. పంచుకునే మనసుతో జీవిస్తున్న ఈ చిన్న గ్రామం నిజంగా ఓ ఆదర్శ గ్రామమే కదా

## వంట నూనెపై కొత్త నిబంధనలు.. ఇకపై అలా విక్రయిస్తే రూ.10 లక్షల జరిమానా, జైలు శిక్ష!

నిబంధనలను ఉల్లంఘించి అసురక్షిత ఆహారం విక్రయించడం, కల్తీ పదార్థాలు కలిగి ఉండటం లేదా సరైన లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం వంటి వాటికి రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. సబ్‌స్టాండర్డ్ నూనెకు రూ.5 లక్షల వరకు.వంట నూనె విక్రయాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. కల్తీని అరికట్టడం, ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఫీణాూ) కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ఫీణాూ కమిషనర్ తుకారాం ముండే ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు

**ప్యాకెట్ లేకుండా నూనె విక్రయిస్తే చర్యలు**

ఇకపై లూజ్‌గా లేదా ప్యాకెట్ లేకుండా వంట నూనెను విక్రయించడాన్ని నిషేధిస్తూ ఫీణాూ ఆదేశాలు జారీ చేసింది. నూనెను తప్పనిసరిగా సీల్ చేసిన, ట్యాంపర్ ప్రూఫ్, పూర్తి వివరాలతో కూడిన ప్యాకేజీలోనే విక్రయించాలి. ఈ నిబంధనలు తయారీదారుల నుంచి రిటైలర్లు, ఆన్‌లైన్ విక్రేతల వరకు మొత్తం సరఫరా వ్యవస్థకు వర్తిస్తాయి.

**రూ.10 లక్షల వరకు జరిమానా**

నిబంధనలను ఉల్లంఘించి అసురక్షిత ఆహారం విక్రయించడం, కల్తీ పదార్థాలు కలిగి ఉండటం లేదా సరైన లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం వంటి వాటికి రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. సబ్‌స్టాండర్డ్ నూనెకు రూ.5 లక్షల వరకు, తప్పుదోవ పట్టించే లేబులింగ్‌కు రూ.3 లక్షల వరకు జరిమానా ఉండవచ్చు. అంతేకాకుండా, నిబంధనల తీవ్రతను బట్టి జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారుఆవ నూనె విషయంలో ప్రత్యేక నిబంధనలు

ఆవ నూనెలో ఇతర నూనెలను అనధికారికంగా కలపడం కూడా నిషేధించారు. ఆవ నూనెను 100 శాతం స్వచ్ఛమైనదిగా విక్రయించాల్సి ఉంటుందని ఎఫ్‌డీఏ స్పష్టం చేసింది. తనిఖీల్లో చౌకైన ఇతర నూనెలను కలపడం, లేబుల్స్ మార్చడం, గడువు సమీపించిన నూనెను తిరిగి ప్యాక్ చేయడం వంటి ఉల్లంఘనలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

**పాత డబ్బాల్లో నూనె విక్రయం వద్దు**

మినరల్ ఆయిల్, పెయింట్స్, కెమికల్స్ లేదా ఇతర పదార్థాలను నిల్వ చేసిన కంటైనర్లను తిరిగి వంట నూనె కోసం ఉపయోగించడాన్ని కూడా ఫీణాూ నిషేధించింది. తుప్పుపట్టిన, పగిలిన లేదా సరిగా లేని కంటైనర్లను ఉపయోగిస్తే నూనె కలుషితమయ్యే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు.

**వాడిన నూనెను మళ్లీ మళ్లీ వేడి చేయొద్దు**

హోటళ్లు, రెస్టారెంట్లలో వంట నూనెను పదేపదే వేడి చేసి ఉపయోగించడంపై కూడా ఫీణాూ దృష్టి పెట్టింది. ఇలా చేయడం వల్ల హానికరమైన పదార్థాలు పెరిగే అవకాశం ఉందని, అందుకే వాడిన నూనెను తిరిగి ఆహార తయారీలో ఉపయోగించకూడదని సూచించింది

## ఢిల్లీని షేక్ చేస్తున్న ఉల్లి.. వారం రోజుల్లోనే రెట్టింపైన ధరలు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఉల్లి ధరలు దేశ రాజధానిని మళ్లీ షేక్ చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు అదుపులోనే ఉన్న ఉల్లి ధర వారం రోజుల్లోనే అమాంతం పెరిగింది. ఆగస్టు 17న కిలో రూ. 35 ఉండగా, ప్రస్తుతం రూ. 65 నుంచి 70 వరకు చేరింది. సగటున చిల్లర మార్కెట్‌లో కిలో రూ. 42 వరకు పలుకుతుండగా, ఇది గతేడాదితో పోలిస్తే 45 శాతం, గడిచిన నెలతో పోలిస్తే 19 శాతం అధికం. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ లెక్కల ప్రకారం హోల్‌సేల్ మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లి ధర రూ. 2,897కి చేరింది. రాబోయే పండుగల సీజన్‌లో ఉల్లితో పాటు కూరగాయలు, చైనా దిగుమతుల ధరలు కూడా పెరగడంతో సామాన్యుల వంటఇంటి బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది.

**ధరల పెరుగుదలకు కారణాలు:**

ఉల్లి దిగుబడి తగ్గడం, బఫర్ స్టాక్ నిల్వలు ముగిసిపోవడం, పండుగల సీజన్ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణాలని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. మార్చి-ఏప్రిల్‌లో వచ్చిన రబీ పంట అక్టోబర్ వరకు సరఫరా కావాల్సి ఉండగా, నిల్వ ఉంచిన ఉల్లి నాణ్యత దెబ్బతినడం, నిల్వలు అయిపోవడంతో ఈ సమస్య ఎదురైంది. మహారాష్ట్రలో వర్షపాతం ఆలస్యమవ్వడంతో నాసిక్ ప్రాంతం నుంచి ఖరీఫ్ పంట రాక ఆలస్యమవుతోంది. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చే కొద్దిపాటి సరఫరాయే ప్రస్తుతం దిగుమతికి ఆధారంగా మారింది.

**తగ్గుదల ఎప్పుడు?**

కొత్త ఖరీఫ్ పంట చేతికి వచ్చే వరకు లేదా అక్టోబర్ చివరి నాటి వరకు ఉల్లి ధరలు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# బిచ్చమెత్తుకుని బతికింది.. మరణం తర్వాత ఆమె నివాసంలో వెతకగా

తెలంగాణ పత్రిక ప్రతినిధి

జీవితాంతం బిచ్చమెత్తుకుంటూ గడిపిన ఓ వృద్ధురాలు మరణించిన తర్వాత ఆమె ఇంట్లో రూ.8 లక్షలకు పైగా నగదు బయటపడటం మండ్యలో సంచలనం సృష్టించింది. నోట్ల కట్టలు, నాణేల గుట్టలు చూసి బంధువులు, స్థానికులు షాక్‌కు గురయ్యారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి కర్ణాటకలోని మండ్య నగరంలో ఓ వృద్ధురాలి జీవితం, ఆమె మరణం తర్వాత బయటపడిన నిజాలు ఇప్పుడు స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. జీవించి ఉన్నంతకాలం బిచ్చమెత్తుకుంటూ జీవనం సాగించిన ఆ వృద్ధురాలు.. ఎన్నేళ్లుగా కూడబెట్టిన డబ్బును ఇంట్లోనే దాచిపెట్టినట్లు తెలుస్తోంది. ఆమె మరణానంతరం ఇంట్లో కుప్పలుగా నాణేలు, నోట్ల కట్టలు బయటపడటంతో అందరూ షాక్‌కు గురయ్యారు. లెక్కించగా రూ.8 లక్షలకు పైగా నగదు ఉన్నట్లు సమాచారంబిచ్చమెత్తుకుంటూ జీవనం మండ్య నగరంలోని గుట్టలు ప్రాంతానికి చెందిన హుర్ (నూర్‌గా కూడా స్థానికులు పిలుస్తున్నట్లు సమాచారం) అనే వృద్ధురాలు కొన్నేళ్లుగా బిచ్చమెత్తుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కుటుంబ సభ్యులు ఆమెను సరిగా పట్టించుకోకపోవడంతోనే ఆమె ఇలా జీవించాల్సి వచ్చిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంత్యక్రియల





తర్వాత బయటపడ్డ రహస్యం వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న హుర్ ఇటీవల మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు పూర్తైన తర్వాత బంధువులు, స్థానికులు ఆమె ఇంటికి వెళ్లారు. అక్కడ కనిపించిన దృశ్యం వారిని ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. ఇంటి లోపల నోట్ల కట్టలు, భారీగా నాణేలు కనిపించాయి. వాటిని అందరూ కలిసి లెక్కించగా రూ.8 లక్షలకు పైగా నగదు ఉన్నట్లు గుర్తించారు. ఎన్నేళ్లుగా బిచ్చమెత్తుకుని హుర్ కూడబెట్టిన డబ్బేనని స్థానికులు భావిస్తున్నారుబతికున్నప్పుడు పట్టించుకోలేదు.. ఇప్పుడు డబ్బు కోసం? హుర్ జీవించి ఉన్న సమయంలో ఆమెను కుటుంబ సభ్యులు పెద్దగా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఆమె మరణం తర్వాత ఇంట్లో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో బంధువులు అక్కడికి చేరుకుని ఆ డబ్బుపై హక్కుల కోసం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. నగదును పంచుకునేందుకు పంచాయతీ కూడా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. బతికున్నప్పుడు ఆమెను పట్టించుకోని వారు.. ఇప్పుడు ఆమె దాచుకున్న డబ్బు కోసం రావడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఈ వ్యవహారం ప్రస్తుతం మండ్యలో చర్చనీయాంశంగా మారింది. అసలు మొత్తం ఎంత? ఈ ఘటన మండ్య ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నట్లు సమాచారం. హుర్ వద్ద ఈ నగదు ఎప్పటి నుంచి ఉంది? అసలు మొత్తం ఎంత? ఇంట్లో ఆమె డబ్బును ఎక్కడెక్కడ దాచిపెట్టింది? అనే అంశాలపై బంధువులు ఇంకా వెతుకుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఘటన కర్ణాటక వ్యాప్తంగా ఆసక్తికర చర్చకు దారితీసింది.

# రాఖీ పౌర్ణమి చరిత్ర

**పరిచయం**

భారతదేశం అనేక సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచారాలు, పండుగలకు నిలయంగా ఉంది. ప్రతి పండుగ వెనుక ఒక ప్రత్యేకమైన చరిత్ర, ఆధ్యాత్మిక భావన, సామాజిక సందేశం ఉంటుంది. అలాంటి విశిష్టమైన పండుగలలో రాఖీ పౌర్ణమి ఒకటి. దీనిని రక్షాబంధన్, రాఖీ పండుగ, రక్షా పౌర్ణమి అనే పేర్లతో కూడా పిలుస్తారు. రాఖీ పౌర్ణమి సాధారణంగా శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టి, వారి ఆరోగ్యం, ఆయుష్షు, ఆనందం, అభివృద్ధి కోసం ప్రార్థిస్తారు. సోదరులు కూడా తమ సోదరీమణులను ప్రేమగా, గౌరవంగా చూసుకుంటామని, జీవితంలో ఎలాంటి పరిస్థితి వచ్చినా వారికి అండగా నిలుస్తామని హామీ ఇస్తారు. అయితే రాఖీ పండుగను కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య జరిగే ఒక సంప్రదాయంగా మాత్రమే చూడలేము. దీని వెనుక రక్షణ, ప్రేమ, నమ్మకం, బాధ్యత, కుటుంబ బంధం, సోదరభావం మరియు సామాజిక ఐక్యత వంటి గొప్ప విలువలు ఉన్నాయి. “రక్షాబంధన్” అనే పదానికి అర్థం “రక్షాబంధన్” అనే పదం సంస్కృతంలోని రెండు పదాల నుంచి వచ్చింది. రక్ష ం బంధన్ = రక్షాబంధన్ “రక్ష” అంటే కాపాడటం లేదా రక్షించడం. “బంధన్” అంటే బంధం లేదా అనుబంధం. అందువల్ల “రక్షాబంధన్” అంటే రక్షణకు సంబంధించిన పవిత్రమైన బంధం అని అర్థం. సోదరి సోదరుడి చేతికి రాఖీ కట్టినప్పుడు అది ఒక పవిత్రమైన వాగ్దానానికి ప్రతీకగా భావిస్తారు. సోదరుడు తన సోదరిని కష్టకాలంలో ఆదుకుంటానని, ఆమెకు అండగా ఉంటానని హామీ ఇస్తాడు. అదే సమయంలో సోదరి కూడా తన సోదరుడి సుఖసంతోషాల కోసం ప్రార్థిస్తుంది. కాబట్టి రాఖీ అనేది కేవలం రంగురంగుల దారం కాదు. అది రక్తసంబంధం, ప్రేమ, ఆప్యాయత, నమ్మకం మరియు బాధ్యతలకు ప్రతీక. రాఖీ పౌర్ణమి యొక్క పురాణ నేపథ్యం రాఖీ పౌర్ణమి గురించి భారతీయ పురాణాలు, ఇతిహాసాలలో అనేక కథలు ఉన్నాయి. వీటిలో కొన్ని కథలు శతాబ్దాలుగా ప్రజల మధ్య ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ముఖ్యమైన కథలను పరిశీలిస్తే రక్షాబంధన్ యొక్క ప్రాచీనత మరియు భావాన్ని అర్థం చేసుకోవచ్చు.

**1. శ్రీకృష్ణుడు -- ద్రౌపది కథ**

రాఖీ పండుగకు సంబంధించిన అత్యంత ప్రసిద్ధ కథలలో శ్రీకృష్ణుడు మరియు ద్రౌపది కథ ఒకటి. మహాభారత కాలంలో ఒక సందర్భంలో శ్రీకృష్ణుడి చేతికి గాయం అయి రక్తం కారిందని ప్రసిద్ధ కథనం. అది చూసిన ద్రౌపది వెంటనే తన చీరలోని ఒక చిన్న భాగాన్ని చించి శ్రీకృష్ణుడి చేతికి కట్టింది. ద్రౌపది తనపై చూపిన ఆప్యాయతను శ్రీకృష్ణుడు ఎంతో గొప్పగా భావించాడు. ఆమెను తన సోదరిగా భావించి, ఆమెకు ఎప్పటికీ అండగా ఉంటానని సంకల్పించాడని కథనం చెబుతుంది. తరువాత కౌరవుల సభలో ద్రౌపదికి తీవ్ర అవమానం జరిగినప్పుడు, ఆమె శ్రీకృష్ణుడిని ప్రార్థించింది. శ్రీకృష్ణుడు ఆమెను రక్షించాడని మహాభారత కథనం చెబుతుంది. ఈ కథలో రాఖీ అనే పదం ప్రత్యక్షంగా లేకపోయినా, ద్రౌపది చూపించిన సోదరభావం మరియు శ్రీకృష్ణుడు ఆమెకు ఇచ్చిన రక్షణ భావనను రక్షాబంధన్ సంప్రదాయంతో అనుసంధానిస్తారు. ఈ కథ మనకు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుంది: ప్రేమతో ఏర్పడిన బంధం రక్తసంబంధం కంటే కూడా గొప్పదై ఉండవచ్చు.

**2. ఇంద్రుడు -- ఇంద్రాణి కథ**

రక్షాబంధన్‌కు సంబంధించిన మరో పురాణ కథ దేవేంద్రుడికి సంబంధించినది. పురాణ కథనం ప్రకారం ఒకసారి దేవతలు మరియు అసురుల మధ్య తీవ్రమైన యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో దేవేంద్రుడు మరియు దేవతలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అప్పుడు ఇంద్రుడి భార్య శచీదేవి లేదా ఇంద్రాణి తన భర్త విజయాన్ని కోరుకుంటూ పవిత్రమైన రక్షా దారాన్ని సిద్ధం చేసిందని కథనం చెబుతుంది. మంత్రోచ్ఛారణలతో పూజించిన ఆ రక్షా దారాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ రక్షా దారం ఇంద్రుడికి ధైర్యం, ఆత్మవిశ్వాసం కలిగించిందని, చివరకు ఇంద్రుడు యుద్ధంలో విజయం సాధించాడని పురాణాలలో చెప్పబడింది. ఈ కథలో రక్షా దారం కేవలం కుటుంబ బంధానికి మాత్రమే కాకుండా ధైర్యం, విశ్వాసం మరియు విజయానికి ప్రతీకగా కనిపిస్తుంది.

**3. బలి చక్రవర్తి -- లక్ష్మీదేవి కథ**

రక్షాబంధన్‌కు సంబంధించిన మరో ప్రసిద్ధ పురాణ కథ బలి చక్రవర్తి మరియు లక్ష్మీదేవికి సంబంధించినది. బలి చక్రవర్తి గొప్ప దానశీలి మరియు భక్తుడు. శ్రీమహావిష్ణువు వామన అవతారంలో బలి చక్రవర్తి వద్దకు వెళ్లి మూడు అడుగుల భూమిని దానం చేయమని కోరాడు. బలి చక్రవర్తి ఆ కోరికను అంగీకరించాడు. వామనుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శించి రెండు అడుగులతో భూమి, ఆకాశాలను కొలిచాడు. మూడవ అడుగు ఎక్కడ పెట్టాలని అడిగినప్పుడు బలి తన తలపై పెట్టమని చెప్పాడు.

బలి భక్తికి మెచ్చిన శ్రీమహావిష్ణువు అతనికి వరం ఇచ్చాడని పురాణ కథనం చెబుతుంది. ఈ కథకు సంబంధించిన ఒక ప్రసిద్ధ సంప్రదాయ కథనం ప్రకారం, లక్ష్మీదేవి బలి చక్రవర్తిని తన సోదరుడిగా భావించి రక్షా దారం కట్టింది. బలి ఆమెను తన సోదరిగా అంగీకరించాడు. ఈ కథ ద్వారా రాఖీ బంధం కేవలం పుట్టుకతో ఏర్పడిన అన్నాచెల్లెళ్ల బంధమే కాదని, ప్రేమ, గౌరవం మరియు ఆప్యాయతతో ఏర్పడే బంధం కూడా పవిత్రమైనదని తెలుస్తుంది.

**4. యముడు -- యమున కథ**

రాఖీ పౌర్ణమికి సంబంధించిన మరో కథ యమధర్మరాజు మరియు అతని సోదరి యమునకు సంబంధించినది. పురాణ కథనం ప్రకారం యమున తన సోదరుడు యమధర్మరాజును తన ఇంటికి ఆహ్వానించింది. అతనికి సాదరంగా స్వాగతం పలికి, పూజ చేసి, ప్రేమతో భోజనం పెట్టింది. యమున చూపించిన ప్రేమాభిమానాలకు సంతోషించిన యముడు ఆమెకు ఒక వరం ఇవ్వాలని కోరాడు. సోదరుడు తనను ఎల్లప్పుడూ ప్రేమగా గుర్తు చేసుకోవాలని, సోదర--సోదరి బంధం శాశ్వతంగా ఉండాలని ఆమె కోరిందని కథనం. ఈ కథ కూడా సోదర--సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ మరియు అనుబంధం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. రాఖీ పౌర్ణమి యొక్క చారిత్రక నేపథ్యం రాఖీ పౌర్ణమికి పురాణ నేపథ్యంతో పాటు చారిత్రక మరియు సామాజిక ప్రాధాన్యం కూడా ఉంది. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో రక్షా దారాన్ని పవిత్రంగా భావించే సంప్రదాయాలు ప్రాచీన కాలం నుంచే ఉన్నాయి. కాలక్రమేణా ఈ సంప్రదాయం సోదరుడు--సోదరి బంధానికి ప్రత్యేకంగా అనుసంధానమైంది.

మధ్యయుగ భారతదేశంలో రాజకీయ పరిస్థితులు సంక్లిష్టంగా ఉన్న సమయంలో కూడా రాఖీని పరస్పర రక్షణ మరియు విశ్వాసానికి ప్రతీకగా ఉపయోగించినట్లు అనేక కథనాలు ఉన్నాయి. రాణి కర్ణావతి -- హుమాయూన్ కథరాఖీ పండుగకు సంబంధించిన అత్యంత ప్రసిద్ధ చారిత్రక కథ మేవార్ రాణి కర్ణావతి మరియు మొఘల్ చక్రవర్తి హుమాయూన్కు సంబంధించినది. ప్రసిద్ధ కథనం ప్రకారం మేవార్ రాణి కర్ణావతి తన రాజ్యంపై ప్రమాదం ఏర్పడిన సమయంలో మొఘల్ చక్రవర్తి హుమాయూన్‌కు రాఖీ పంపింది. ఆమె హుమాయూన్‌ను తన సోదరుడిగా భావించి సహాయం కోరిందని చెబుతారు. హుమాయూన్ ఆ రాఖీని సోదర బంధానికి ప్రతీకగా స్వీకరించి, ఆమెకు సహాయం చేయడానికి ప్రయత్నించాడని ప్రసిద్ధ కథనం.

అయితే ఈ సంఘటనకు సంబంధించిన చారిత్రక ఆధారాలపై చరిత్రకారుల మధ్య చర్చ ఉంది. అందువల్ల దీనిని ఖచ్చితంగా నిర్ధారించబడిన చరిత్రగా కాకుండా ప్రసిద్ధ చారిత్రక సంప్రదాయ కథనంగా చూడాలి.





ఈ కథ ప్రజలలో రాఖీకి ఉన్న ప్రాధాన్యాన్ని మాత్రం స్పష్టంగా చూపిస్తుంది.

**స్వాతంత్ర్యోద్యమంలో రాఖీ**

రాఖీ పౌర్ణమికి భారత స్వాతంత్ర్యోద్యమంలో కూడా ఒక ప్రత్యేకమైన సామాజిక ప్రాధాన్యం ఏర్పడింది. 1905లో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్ విభజనను ప్రకటించింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరిగాయి. ఈ సమయంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రజల మధ్య ఐక్యతను పెంచడానికి రాఖీ సంప్రదాయాన్ని ఉపయోగించారని ప్రసిద్ధి. హిందువులు, ముస్లింలు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని పరస్పరం సోదరభావాన్ని వ్యక్తం చేయాలని ఆయన ప్రోత్సహించినట్లు చారిత్రక వర్ణనలు చెబుతాయి. దీంతో రాఖీ కేవలం కుటుంబ పండుగగా కాకుండా సామాజిక ఐక్యత మరియు జాతీయ సమైక్యతకు ప్రతీకగా కూడా నిలిచింది.

**రాఖీ పౌర్ణమి సందర్భంగా జరిగే కార్యక్రమాలు**

రాఖీ పౌర్ణమి రోజున ఇళ్లలో ప్రత్యేకమైన పండుగ వాతావరణం కనిపిస్తుంది. ఉదయం కుటుంబ సభ్యులు స్నానం చేసి సంప్రదాయ దుస్తులు ధరించి పూజలు చేస్తారు. సోదరీమణులు రాఖీలు, పూజా సామగ్రి, స్వీట్లు సిద్ధం చేసుకుంటారు. సోదరుడిని పూజా స్థలంలో లేదా ఇంటి ముందు కూర్చోబెట్టి ముందుగా హారతి ఇస్తారు. అనంతరం నుదుటిపై తిలకం పెడతారు. తరువాత మణికట్టుకు రాఖీ కడతారు. రాఖీ కట్టిన తరువాత సోదరుడికి స్వీట్లు తినిపిస్తారు. సోదరుడు కూడా సోదరికి బహుమతిని అందిస్తాడు. కొన్ని కుటుంబాల్లో పెద్దలను నమస్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేసి పండుగను ఆనందంగా జరుపుకుంటారు.

**రాఖీకి సంబంధించిన సంప్రదాయాలు**

రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రాంతానుసారం సంప్రదాయాలు మారుతూ ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో రాఖీతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మరికొన్ని ప్రాంతాల్లో నదులు, దేవాలయాలు లేదా పవిత్ర ప్రదేశాలలో పూజలు చేస్తారు. కొన్ని కుటుంబాల్లో సోదరులు తమ సోదరీమణులకు వస్త్రాలు, నగలు, స్వీట్లు, పుస్తకాలు లేదా ఇతర బహుమతులు ఇస్తారు. ఆధునిక కాలంలో రాఖీ బహుమతుల రూపంలో కూడా అనేక మార్పులు వచ్చాయి. పుస్తకాలు, దుస్తులు, గడియారాలు, మొక్కలు, వ్యక్తిగత వస్తువులు వంటి అనేక బహుమతులు ఇవ్వడం సాధారణమైంది.

**భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో రాఖీ**

భారతదేశంలోని ప్రతి ప్రాంతంలో రాఖీ పౌర్ణమిని ఒకే విధంగా జరుపుకోరు. ఉత్తర భారతదేశంలో రక్షాబంధన్‌ను ముఖ్యమైన కుటుంబ పండుగగా జరుపుకుంటారు. సోదరీమణులు సోదరులకు రాఖీలు కడతారు. మహారాష్ట్రలో ఈ పౌర్ణమిని నారలీ పౌర్ణిమతో కూడా అనుసంధానిస్తారు. ముఖ్యంగా సముద్రతీర ప్రాంతాల్లో మత్స్యకారులు సముద్రానికి పూజలు నిర్వహిస్తారు. దక్షిణ భారతదేశంలో కూడా శ్రావణ పౌర్ణమికి ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. ప్రాంతానుసారం వ్రతాలు, పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాలలో రాఖీ పౌర్ణమిని అన్నాచెల్లెళ్ల ప్రేమకు ప్రతీకగా జరుపుకుంటారు. సోదరీమణులు సోదరుల చేతికి రాఖీ కట్టి, వారి శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు.

**రాఖీ పౌర్ణమి -- అన్నాచెల్లెళ్ల బంధం**

అన్నాచెల్లెళ్ల బంధం భారతీయ కుటుంబ వ్యవస్థలో ఎంతో ప్రత్యేకమైనది. చిన్నప్పటి నుంచి కలిసి పెరిగే సోదరులు--సోదరీమణుల మధ్య ప్రేమతో పాటు సరదా, ఆటపాటలు, చిన్న చిన్న గొడవలు కూడా ఉంటాయి. అయితే ఎంత గొడవ జరిగినా కష్టకాలంలో ఒకరికి ఒకరు అండగా నిలబడటం ఈ బంధం యొక్క గొప్పతనం. రాఖీ పౌర్ణమి ఈ అనుబంధాన్ని మరోసారి గుర్తు చేసే రోజు. సోదరి రాఖీ కడుతున్నప్పుడు తన సోదరుడి సంతోషాన్ని కోరుకుంటుంది. సోదరుడు ఆమెకు అండగా నిలబడతానని హామీ ఇస్తాడు. అందువల్ల రాఖీ పండుగలో ప్రధానమైనది రాఖీ దారం కాదు -- దాని వెనుక ఉన్న భావోద్వేగం.

**రాఖీ యొక్క సాంస్కృతిక ప్రాధాన్యం**

భారతీయ సంస్కృతిలో దారానికి కూడా పవిత్రమైన స్థానం ఉంది. పూజలు, వ్రతాలు, యజ్ఞాలు వంటి సందర్భాల్లో పవిత్ర దారాలను కట్టే సంప్రదాయం ఉంది. అదే విధంగా రాఖీ కూడా పవిత్రమైన బంధానికి చిహ్నంగా మారింది. రాఖీ రంగులు, అలంకరణలు, ఆకారాలు కాలానుగుణంగా మారుతున్నప్పటికీ దాని ప్రధాన సందేశం మారలేదు. ప్రేమ మారదు, బంధం మారదు, బాధ్యత మారదు.

**ఆధునిక కాలంలో రాఖీ**

నేటి ఆధునిక జీవన విధానంలో ప్రజలు విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు వంటి కారణాలతో వివిధ నగరాలు, రాష్ట్రాలు, దేశాలలో నివసిస్తున్నారు. దీంతో సోదరులు--సోదరీమణులు ప్రతిసారి ప్రత్యక్షంగా కలుసుకోలేకపోవచ్చు. అయినప్పటికీ రాఖీ పండుగ సందర్భంగా పోస్టు, కొరియర్, ఆన్‌లైన్ షాపింగ్ వంటి మార్గాల ద్వారా రాఖీలు పంపుతున్నారు. వీడియో కాల్స్, ఫోన్ కాల్స్ ద్వారా ఒకరినొకరు పలకరించుకుంటున్నారు. విదేశాలలో ఉన్న సోదరులకు కూడా సోదరీమణులు రాఖీలు పంపుతున్నారు. దీనివల్ల దూరం పెరిగినా బంధం మాత్రం కొనసాగుతుందని తెలుస్తుంది.

**రాఖీ పండుగలో వచ్చిన ఆధునిక మార్పులు**

ప్రస్తుతం రాఖీలు అనేక కొత్త రూపాలలో లభిస్తున్నాయి. పిల్లల కోసం కార్టూన్ రాఖీలు, పేర్లు ఉన్న రాఖీలు, ఫోటో రాఖీలు, వెండి రాఖీలు, చేతితో తయారు చేసిన రాఖీలు, పర్యావరణహిత రాఖీలు వంటి అనేక రకాల రాఖీలు అందుబాటులో ఉన్నాయి.

కొంతమంది ప్లాస్టిక్‌కు బదులుగా పత్తి, విత్తనాలు, కాగితం లేదా సహజ పదార్థాలతో తయారు చేసిన పర్యావరణహిత రాఖీలను ఉపయోగిస్తున్నారు.

ఇది పండుగను పర్యావరణ పరిరక్షణతో అనుసంధానించే మంచి మార్పుగా చెప్పవచ్చు.

**రాఖీ పండుగలో మహిళల ప్రాధాన్యం**

రాఖీ పౌర్ణమి మహిళల భద్రత, గౌరవం గురించి కూడా ఆలోచించే అవకాశం కల్పిస్తుంది. సోదరుడు సోదరిని కాపాడటం మాత్రమే రాఖీ యొక్క అర్థం కాదు. నేటి సమాజంలో మహిళలకు సమాన గౌరవం, స్వేచ్ఛ, విద్య, అవకాశాలు మరియు భద్రత కల్పించడం కూడా ముఖ్యమే. అందువల్ల రాఖీ రోజున సోదరుడు ఇచ్చే వాగ్దానం



కేవలం వ్యక్తిగత రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా, మహిళల గౌరవాన్ని కాపాడే బాధ్యతను కూడా సూచించాలి.

**రాఖీ -- రక్తసంబంధానికి మించిన బంధం**

రాఖీ పండుగలో మరో గొప్ప ప్రత్యేకత ఏమిటంటే ఇది కేవలం ఒకే కుటుంబానికి పరిమితం కాదు. స్నేహితులు, బంధువులు, ఆప్తులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తులు కూడా పరస్పరం రాఖీలు కట్టుకోవచ్చు.

దీని ద్వారా “మనమందరం ఒక కుటుంబం, ఒకరికొకరం అండగా ఉండాలి” అనే భావన ఏర్పడుతుంది. ఈ కారణంగా రాఖీ పండుగ సామాజిక ఐక్యతకు కూడా ఒక ప్రతీకగా నిలిచింది.

**రాఖీ పౌర్ణమి ద్వారా నేర్చుకోవాల్సిన విలువలు**

రాఖీ పండుగ మనకు అనేక జీవిత విలువలను నేర్పుతుంది.

1. ప్రేమ

కుటుంబ సభ్యుల మధ్య ప్రేమను పెంపొందించుకోవాలి.

2. నమ్మకం

ఏ పరిస్థితుల్లోనైనా ఒకరిపై ఒకరు నమ్మకం ఉంచాలి.

3. బాధ్యత

బంధువుల పట్ల మన బాధ్యతలను గుర్తించాలి.

4. గౌరవం

సోదరీమణులను మరియు ప్రతి మహిళను గౌరవించాలి.

5. సహాయం

కష్టకాలంలో అవసరమైన వారికి సహాయం చేయాలి.

6. ఐక్యత

కుటుంబంలోనే కాకుండా సమాజంలో కూడా ఐక్యతను పెంపొందించాలి.

7. మానవత్వం

రక్తసంబంధం లేకపోయినా ప్రేమ, దయ, సహాయం ద్వారా బంధాలను ఏర్పరచుకోవచ్చు.

**రాఖీ పౌర్ణమి యొక్క ఆధ్యాత్మిక సందేశం**

రాఖీ పండుగకు ఆధ్యాత్మికంగా కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది.

రక్షా దారం మనిషికి ధైర్యం, విశ్వాసం మరియు శుభం కలగాలని కోరుకునే భావనను సూచిస్తుంది. సోదరి తన సోదరుడి ఆరోగ్యం మరియు దీర్ఘాయుష్షు కోసం ప్రార్థించడం, సోదరుడు తన సోదరికి అండగా ఉంటానని వాగ్దానం చేయడం ద్వారా ఇద్దరి మధ్య పరస్పర శ్రేయస్సు భావన ఏర్పడుతుంది.

అందువల్ల రాఖీ పౌర్ణమి “నేను నీకు అండగా ఉంటాను -- నువ్వు నాకు అండగా ఉండు” అనే పరస్పర విశ్వాసానికి ప్రతీకగా చెప్పవచ్చు.

**నేటి యువతకు రాఖీ ఇచ్చే సందేశం**

నేటి యువత ఆధునిక విద్య, ఉద్యోగాలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు వేగవంతమైన జీవన విధానంలో ముందుకు సాగుతోంది. ఇలాంటి సమయంలో కుటుంబ సంబంధాలను మరచిపోకుండా వాటిని గౌరవించడం చాలా అవసరం.

రాఖీ పౌర్ణమి యువతకు కుటుంబ సభ్యులతో సమయం గడపడం, పెద్దలను గౌరవించడం, సోదర--సోదరీమణుల మధ్య ప్రేమను పెంచుకోవడం వంటి విలువలను గుర్తు చేస్తుంది. సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు చెప్పడం మాత్రమే కాకుండా, నిజ జీవితంలో కూడా కుటుంబ సభ్యులకు అవసరమైనప్పుడు అండగా ఉండటం రాఖీ యొక్క నిజమైన స్ఫూర్తి.

**రాఖీ పౌర్ణమి -- నేటి సమాజంలో ప్రాధాన్యం**

నేటి సమాజంలో మనుషులు ఒకరికొకరు దూరంగా జీవిస్తున్నారు. కుటుంబాలు చిన్నవిగా మారుతున్నాయి. ఉద్యోగాల కోసం యువత వివిధ నగరాలకు, దేశాలకు వెళు న్నారు. ఈ పరిస్థితిలో కుటుంబ బంధాలను గుర్తు చేసే పండుగలకు మరింత ప్రాధాన్యం ఉంది. రాఖీ పౌర్ణమి కుటుంబ సభ్యులను మళ్లీ ఒకచోటికి తీసుకువచ్చే అవకాశం కల్పిస్తుంది. దూరంగా ఉన్న సోదరులు--సోదరీమణులు ఒకరినొకరు గుర్తు చేసుకుంటారు. అందువల్ల ఆధునిక సమాజంలో కూడా రాఖీ పౌర్ణమి తన ప్రాధాన్యాన్ని కోల్పోలేదు.

**రాఖీ పౌర్ణమి మరియు మానవీయ సంబంధాలు**

రాఖీ పండుగ మనకు ఒక గొప్ప విషయాన్ని తెలియజేస్తుంది: బంధం అనేది కేవలం రక్తంతో ఏర్పడేది కాదు; ప్రేమ, విశ్వాసం, గౌరవం మరియు పరస్పర సహకారంతో కూడా ఏర్పడుతుంది. ఒక వ్యక్తి మరొక వ్యక్తి పట్ల నిజమైన ప్రేమ, గౌరవం మరియు రక్షణ భావన కలిగి ఉంటే అది కూడా ఒక పవిత్రమైన బంధమే. అందుకే రాఖీ పండుగ కుటుంబాన్ని దాటి సమాజంలో సోదరభావాన్ని పెంచే శక్తిని కలిగి ఉంది.

**ముగింపు**

రాఖీ పౌర్ణమి భారతీయ సంస్కృతిలో ఎంతో గొప్ప స్థానం కలిగిన పండుగ. దీని చరిత్ర పురాణాలు, ఇతిహాసాలు, చారిత్రక కథనాలు మరియు సామాజిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. శ్రీకృష్ణుడు--ద్రౌపది, ఇంద్రుడు--ఇంద్రాణి, బలి చక్రవర్తి--లక్ష్మీదేవి వంటి పురాణ కథలు రక్షా దారం యొక్క ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. రాణి కర్ణావతి--హుమాయూన్ కథ రాఖీని పరస్పర విశ్వాసం మరియు రక్షణతో అనుసంధానించిన ప్రసిద్ధ చారిత్రక కథనం. బెంగాల్ విభజన సమయంలో రాఖీ సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఉపయోగించబడినట్లు చరిత్రలో ప్రసిద్ధి చెందింది. రాఖీ పౌర్ణమి కేవలం సోదరి సోదరుడి చేతికి రాఖీ కట్టే పండుగ కాదు. ఇది ప్రేమకు గుర్తు, నమ్మకానికి ప్రతీక, బాధ్యతకు గుర్తు, కుటుంబ ఐక్యతకు చిహ్నం మరియు మానవీయ సంబంధాలకు ప్రతిబింబం. రాఖీ కట్టే సమయంలో ఇచ్చే వాగ్దానం ఒక రోజు కోసం మాత్రమే కాకుండా జీవితాంతం నిలిచే ప్రేమ, గౌరవం మరియు బాధ్యతకు ప్రతీక కావాలి. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, పరస్పర గౌరవం, కుటుంబ ఐక్యత, మహిళల గౌరవం, సామాజిక సోదరభావం పెరిగినప్పుడే రాఖీ పండుగ యొక్క నిజమైన ఉద్దేశ్యం నెరవేరుతుంది. అందువల్ల రాఖీ పౌర్ణమి భారతీయ సంస్కృతిలో ఒక పవిత్రమైన కుటుంబ పండుగ మాత్రమే కాకుండా, ప్రేమ, రక్షణ, ఐక్యత, మానవత్వం మరియు సోదరభావాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప పండుగ. “రాఖీ దారం చిన్నదైనా, అది కలిపే బంధం ఎంతో గొప్పది.”

# క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉంది

**-యశోద ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ సుమంత్ కుమార్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26,సూర్యాపేట:

క్యాన్సర్ చికిత్సకు ప్రస్తుతం అనేక ఆధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రోగికి ఒకే రకమైన చికిత్స విధానం సరిపోదని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధుల వైద్య నిపుణుడు డాక్టర్ సుమంత్ కుమార్ మల్లుభట్టు తెలిపారు. బుధవారం సూర్యాపేట పట్టణంలో యంఏన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి రోగి ఆరోగ్య పరిస్థితి, క్యాన్సర్ రకం, వ్యాధి తీవ్రతను బట్టి చికిత్స విధానాన్ని నిర్ణయిస్తామని తెలిపారు. క్యాన్సర్‌ను పూర్తిగా నియంత్రించడం లేదా తగ్గించడం, రోగి జీవన నాణ్యతను మెరుగుపరచడం, చికిత్స వల్ల కలిగే దుష్ప్రభావాలను సాధ్యమైనంత వరకు తగ్గించడం ఆధునిక క్యాన్సర్ చికిత్స ప్రధాన లక్ష్యాలని వివరించారు.ఆధునిక సాంకేతికతతో చికిత్సలో దుష్ప్రభావాలను తగ్గిం చడంతో పాటు చికిత్స ప్రభావాన్ని కొనసాగించవ చ్చని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో అత్యా ధునిక వికిరణ చికిత్స సాంకేతికతతో కూడిన 'హైపం¯సైట్' యంత్రాన్ని వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ విధా నంలో క్యాన్సర్ ప్రభావిత ప్రాంతాన్ని అత్యంత కచ్చిత త్వంతో గుర్తించి అక్కడికే చికిత్స అందించడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ఆరోగ్య కరమైన కణజా లానికి కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. చికిత్సను అత్యంత ఖచ్చిత త్వంతో నిర్వహించడం ఈ సాంకే తికత ప్రత్యేకత అని పేర్కొ న్నారు. ప్రతి నెల రెండో, నాలుగో బుధవా రాల్లో సూర్యాపేటలోని కనెక్ట్




డయాగ్నస్టిక్ సెంటర్‌లో రోగులకు వైద్య సలహాలు అందుబాటులో ఉంటా యని డాక్టర్ సుమంత్ కుమార్ తెలిపారు. ఈ విలేక´రుల సమావేశంలో యశోద ఆసుపత్రి సికిం ద్రాబాద్ మేనేజర్ కర్నే సుదర్శన్ రెడ్డి, మార్కెటింగ్ బృందం మేనేజర్ ప్రవీణ్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**-అశ్వాపురంలో 15 కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన**

**-ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26,అశ్వాపురం :

వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అశ్వాపురం గ్రామపంచాయతీ ప్రత్యేక చొరవ తీసుకుంది. గ్రామపంచాయతీ పరిధిలోని అశ్వాపురం నుంచి మొండికుంట, గొందిగూడెం వైపు వెళ్లే బీటీ రోడ్డు వెంబడి సుమారు 15 కల్వర్టుల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణం అనంతరం రహదారి వెంబడి ఉన్న కచ్చా డ్రైన్లు దెబ్బతినడంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లే మార్గం లేకుండా పోయింది. దీంతో వర్షాకాలంలో ఇళ్ల పరిసరాలు, రహదారులపై నీరు నిలిచిపోతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి నిల్వ కారణంగా అనారోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. దశలవారీగా మరిన్ని కల్వర్టులు గ్రామపంచాయతీ వద్ద నిధులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినప్పటికీ ప్రజల సమస్య లను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక చొరవతో కల్వర్టుల నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ బానోత్ సదర్ లాల్ తెలిపారు. వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా కల్వర్టులు నిర్మించి రహదారులపై నీరు నిలిచిపో కుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రస్తుతం కల్వర్టులు అవసరమైన మిగిలిన ప్రాంతాలను గుర్తించి, దశలవారీగా మరిన్ని నిర్మాణాలు చేపట్టేం దుకు గ్రామపంచాయతీ సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని



చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామపంచాయతీ పనిచేస్తుం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుల్లూరి ప్రకాష్‌రావు, వార్డు సభ్యులు వేములపల్లి హసిత, చింతల అనుపమ, కాంట్రాక్టర్ సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాకుబ్, గ్రామ పెద్ద వేములపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో రూ.100 కోట్ల భూమికి ఎసరు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి , (ఆగస్టు 25) హైదరాబాద్ :

ఫ్యూచర్ సిటీ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతం. అక్కడ భూముల విలువ పెరుగుతుండటంతో ఓ ముఠా కుట్రకు తెరలేపింది. యజమానులకు తెలియకుండా రూ.100 కోట్లకు పైగా విలువైన భూమిని కొట్టేసేందుకు యత్నించింది. 31.36 ఎకరాల భూముల యజమానుల సంతకాలను ఫోర్జరీ చేసి, నకిలీ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్, జీపీఏను నిందితులు తయారు చేశారు. భూమిని కొట్టేసేందుకు అంతా సిద్ధం చేసిన తరుణంలో పోలీసులకు చిక్కారు. ఆరుగురిని కందుకూరు పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వారి నుంచి నకిలీ జీపీఏ, అభివృద్ధి ఒప్పంద పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నోటీసులతో వెలుగులోకి..: కందుకూరు మండల కేంద్రంలోని సర్వే నంబర్లు 151, 152, 153, 165, 166లో కొందరు యజమానులకు సంబంధించి 31.36 ఎకరాల భూమి ఉంది. మార్కెట్ విలువ ఎకరా రూ.3 కోట్లకుపైనే పలుకుతోంది. వాటిని కొని అభివృద్ధి చేస్తామంటూ ఏపీ వైస్సార్ కడప జిల్లా వేంపల్లెకు చెందిన రాజేంద్రనగర్‌లోని హైదర్‌గూడలో ఉంటున్న పొలిశెట్టి మల్లికార్జున (44), కందుకూరుకు చెందిన మర్రిపల్లి శ్రీనివాస్(37), జూబ్లీహిల్స్‌కు చెందిన వడల రాజేంద్రనాథ్, పుప్పాలగూడకు చెందిన అడిక మంజునాథ్ తదితరులు యజమానుల్ని సంప్రదించారు. కొందరు విక్రయానికి ఒప్పుకోలేదు. దీంతో నిందితులు నకిలీ పత్రాలు సృష్టించారు. వాటిని చూపించి నగర వ్యాపారి పేరిట జీపీఏ చేశారు. భూమి అభివృద్ధికి సిద్ధమైన ఆ వ్యాపారి.. భూములను స్వాధీనం చేయడం లేదంటూ అసలు యజమా



నులకు ఇటీవల నోటీసులు పంపారు. వాటిని చూసి వారు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం బయటపడింది. పొలిశెట్టి మలి ్లకార్జున, మర్రిపల్లి శ్రీనివాస్, వడల రాజేంద్రనాథ్, అడిక మంజునాథ్‌ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. మర్రిపల్లి అర్జున్, మర్రిపల్లి మహేశ్, యు.మహేశ్, తొట్ల సాయి తదితరుల్ని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో మరింత మంది ఉన్నారని, నిందితుల్ని పట్టుకుంటామని కందుకూరు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# సూర్యాపేటలో ఎమ్మెల్యే ఎక్కడ?

**-ప్రజల సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే ఉండి ఏం లాభం?**

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26,సూర్యాపేట:

ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎక్కడ ఉన్నారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి ప్రశ్నించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 36వ, 2వ వార్డుల్లో రూ.5 లక్షల సీసీ డ్రెయిన్ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే ఉండి లేనట్టేనని విమర్శించారు.సూర్యాపేట పట్టణానికి తాగునీరు అందించే విషయంలో ప్రత్యామ్నాయ నీటి వనరులను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథ నీటిపైనే అధికంగా ఆధార పడటం వల్ల మోటార్లు, యంత్రాలు సాంకేతిక సమస్యలకు గురైనప్పుడు తాగునీటి సరఫరాకు ఇబ్బం దులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఒకే నీటి వనరుపై ఆధారపడకుండా పలు ప్రత్యామ్నాయ వనరులను సిద్ధంగా ఉంచాల్సిన అవసరం ఉంద న్నారు. జోసెఫ్‌పార్ట్ నుంచి సుమారు 13 మిలియన్ లీటర్ల నీటి సామర్థ్యం ఉన్న ప్లాంట్ ఉన్నప్పటికీ, అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేదన్నారు. పాలేరు నుంచి నీటిని తీసుకురావడంతో పాటు, ఇమాంపేట సమీపంలోని మిషన్ భగీరథ మార్గం ద్వారా మరో పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపా దనలు చేస్తున్నామని చెప్పారు. అలాగే మూసీ నుంచి నీటిని తీసుకునేందుకు గతంలో ఉన్న సుమారు 10 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన పాత ఫిల్టర్ ప్లాంట్‌ను కూడా వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల ప్రజారోగ్య శాఖ ఉన్నతాధికారులు సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా ప్రత్యామ్నాయ నీటి వనరులు, 200 బార్ పైప్‌లైన్, పాలేరు నీటి వనరులను వారికి చూపించినట్లు తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన ప్రతిపాదనలు రూపొంది స్తున్నామని పేర్కొన్నారు.తాగునీటి సమస్యకు వెంటనే పరిష్కారం చూపుతామని చెప్పలేమని, ఇది పెద్ద బడ్జెట్‌తో కూడుకున్న అంశమని అన్నారు. ముఖ్య మంత్రి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో సూర్యాపేట మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడే ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఉంటుందని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికీ ప్రజల సమస్యల



పరిష్కారంలో వెనుకడుగు వేయబో మన్నారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండకుండా హైదరా బాద్‌లోని బీఆర్ఎస్ భవన్ నుంచి విలేకరుల సమా వేశాలు నిర్వహిస్తూ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ముందుగా ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు నియోజక వర్గానికి ఏం చేశారో సమాధానం చెప్పాల్సి న బాధ్యత ఉందన్నారు. సూర్యాపేట నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసే బాధ్యతను తాము తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, 36వ వార్డు కౌన్సిలర్ మాన్సూర్ బీ ఫారుక్, 2వ వార్డు కౌన్సిలర్ బానోతు సైదులు, తదితరులు పాల్గొన్నారు

# అసభ్య చిత్రాలతో ఆర్మీ మేజర్ భార్యకు వేధింపులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి, (ఆగస్టు 26) హైదరాబాద్ :



ఆమె ఎయిర్ ఇండియాలో క్యాబిన్ క్రూ.ఆమె ఫొటోలను ఇన్‌స్ట్రాగామ్ ఖాతా నుంచి సేకరించి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టూల్స్‌తో అశ్లీలంగా మార్ఫింగ్ చేశాడు ఓ గుర్తు తెలియని వ్యక్తి. సోషల్‌మీడియాలో పోస్టు చేసి వేధిస్తుండటంతో సిటీ సైబర్ క్రైమ్ ఠాణాలో మంగళవారం కేసు నమోదైంది. ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్న ఆమె భర్త ఫిర్యాదు కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.ఇన్‌స్ట్రాగామ్ ఖాతాలో ఉన్న ఆమె ఫొటోలను సేకరించి ఏఐ ఆధారిత సాంకేతికతతో నగ్న, అసభ్యకర చిత్రాలు, వీడియోలుగా మారుస్తున్నాడు. బాధితురాలి ముఖాన్ని పోలిన విధంగా రూపొందించిన ఈ కంటెంట్‌ను రెడిట్, ఇన్‌స్ట్రాగామ్, డిస్కార్డ్ సోషల్ మీడియా వేదికల్లో పోస్టు చేస్తున్నాడు. ఈ విధంగా రూపొందించిన చిత్రాలు, వీడియోలు, పోస్టులను బాధితురాలి బంధువులు, స్నేహితులు, పరిచయస్తులకు చేరేలా చేసి ఆమె పరువుకు భంగం కలిగించేందుకు ప్రయత్నించాడు. రోజూ సోషల్ మీడియా ద్వారా వేధింపులకు పాల్పడుతూ డబ్బు డిమాండ్ చేస్తున్నాడు.

**-ఏడాదిన్నరగా 200కుపైగా పోస్టులు**

ఏడాదిన్నర కాలంగా మొత్తం 200కుపైగా పోస్టులు వివిధ వేదికల్లో నిందితుడు పోస్టు చేశాడు. ఈ వ్యవహారంపై బాధితురాలి భర్త ఆన్‌లైన్‌లో పరిశీలించి కొన్ని యూజర్ ఐడీలు, యూజర్ నేమ్స్, తొలగించిన పోస్టులు, కామెంట్లు తదితరాలకు సంబంధించిన లింకులను గుర్తించారు. వీటి ఆధారంగా సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

# కాంగ్రెస్‌లో నాయకత్వంపై కుట్రలు

**-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

తెలంగాణ పత్రిక, , (ఆగస్టు 26) హైదరాబాద్ :



కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ నాయకత్వాన్ని తొక్కివేసే ప్రయత్నం జరుగుతోందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి కొండా సురేఖ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి వివాదాన్ని సర్దుమణిచే ప్రయత్నంలో భాగంగా కొండా మురళి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో భేటీ కాగా, ఆ సమావేశంలో రాజగోపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారన్న ప్రచారంపై ఆయన స్పందించారు. కొండ సుస్మిత పటేల్ వ్యాఖ్యలకు నాకు సంబంధం లేదు. మునుగోడు అభివృద్ధి నిధుల విషమై చర్చించేందుకు భట్టి విక్రమార్కను కలిశాను. నేను ఎప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయలేదు. తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తిని నేను. ఎంపీ, ఎమ్మెల్యేగా తెలంగాణ కోసం ఆనాడు ఫైట్ చేశా. తెలంగాణ ఏర్పాటులో భాగస్వామ్యం లేని వాళ్ళు ఇవాళ విమర్శలు చేస్తున్నారు.నా పైన విమర్శలు చేసే వాళ్ళు వాళ్ళ స్థాయి ఏంటో గుర్తు చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ నాయకత్వాన్ని తొక్కి వేసే ప్రయత్నం జరుగుతుంది. ఉద్యమంలో లేనివాళ్లు ఇప్పుడు ఉన్నత స్థానంలో ఉండవచ్చు. కొండా సుస్మిత పటేల్ అంశాన్ని ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది. నాలాంటి ఉద్యమ నేతలను విమర్శ చేస్తే తెలంగాణ సమాజం ఊరుకోదు. ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం'అని హెచ్చరికలు జారీ చేశారు.

# పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

**-అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధి నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం..**

**-ఈ నెల 30లోగా దరఖాస్తులు**

తెలంగాణ పత్రిక ఆగస్టు 26,అశ్వాపురం:




అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ ఉచిత శిక్షణ, ఉచిత వసతి కల్పించనున్నట్లు అశ్వాపురం పోలీస్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐపీఎస్ సూచనల మేరకు నూతనంగా వెలువడనున్న పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు అభ్యర్థులను సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే అభ్యర్థులు దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి ఆగస్టు 30వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు.ఎంపిక ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 6న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి సౌకర్యం కల్పించి పోలీస్ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వను న్నట్లు వెల్లడించారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

## అమెరికాలో ఘోర ప్రమాదం.. తెలంగాణకు చెందిన ముగ్గురు యువకుల మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26**

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తెలంగాణలో విషాదాన్ని నింపింది. ఫ్లోరిడా రాష్ట్రంలో చోటుచేసుకున్న ప్రమాదంలో తెలంగాణకు చెందిన ముగ్గురు యువకులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఉన్నత చదువులు, మంచి భవిష్యత్తు కోసం రాహుల్ మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అమెరికాలో ప్రయాణిస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. రాహుల్ మృతిచెందిన విషయం తెలిసి నవీపేట్‌లోని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాదం ఏ వాహనంలో జరుగుతున్న సమయంలో చోటుచేసుకుంది? ప్రమాదానికి అసలు కారణం ఏమిటి? అనే అంశాలపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్‌తో పాటు మృతిచెందిన మరో ఇద్దరు యువకుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాహుల్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## గేమింగ్ జోన్ ల వల్ల మానసిక ఉల్లాసం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26,సూర్యాపేట:**

జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో హోటల్ శ్రీ గ్రాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ గేమింగ్ జోన్ ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఆర్ గేమింగ్ జోన్ నిర్వాహకులు షేక్ రసూల్ మాట్లాడుతూ గేమింగ్ జోన్ వల్ల మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతుందన్నారు.ఈ ఆటలలో నిమగ్నం కావడం వల్ల రోజు వారి పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు.తాము నూతనంగా ప్రారంభించిన ఏఆర్ గేమింగ్ జోన్ లో అందరూ ఆడేలా వర్చువల్ రియాలిటీ, స్కిల్ బేస్డ్ గేమ్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి వర్చువల్ రియాలిటీ ఎక్స్పీరియన్స్ తో పీఎస్ 4, పీఎస్ 5 గేమ్స్ ఆడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ అహ్మద్, షేక్ అహమ్మద్, రసూల్, సాధిక్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి, ఆగస్టు 26, నాగార్జునసాగర్ టౌన్:**

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాజా ప్రసాద్ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజా ప్రసాద్ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నరేందర్, సాగర్ బాబు, చందులాల్, రామకృష్ణ, నాగరాజు, మాజీ వైస్ చైర్మన్ రఘువీర్ బిన్నీ, కాంగ్రెస్ నాయకులు రాజు గోపాల్ రెడ్డి, చిన్ని, ఉంగరాల శీను, శంకర్, మున్సిపల్ అధికారులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ(యం) పాదయాత్రను జయప్రదం చేయండి

**-ఆగస్ట్ 29 నుంచి 31 వరకు జరిగే పాదయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి.**

**-కల్లూరి మల్లేశం, సిపిఐ(యం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26 యాదగిరిగుట్ట :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(యం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఆగస్ట్ 29 నుంచి 31 వరకు నిర్వహిం చనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో సిపిఐ(యం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికను స్థానిక నాయకులతో కలిసి ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న బస్వాపురం, గంధమల్ల ప్రాజెక్ట్ లను బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేయడం కోసం పెండింగ్ లో ఉన్న బడ్జెట్ నీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనేక ప్రాంతాలు సాగునీటి వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వాలు హామీలకే పరిమితం చేస్తున్నాయని విమర్శించారు. ఆలేరు నియోజక వర్గంలోని గ్రామాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రాజెక్టులు, కాలువలు, చెరువుల అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులకు అవసరమైన నిధులను కేటాయించి, నిర్ణీత కాలపరిమితిలో పనులు పూర్తి చేయాలని కోరారు. సాగునీరు అందితే ఈ ప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి చెందడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించే వరకు ప్రజా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఆగస్ట్ 29న భువనగిరి అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభం అవుతుందని ఈ ప్రారం భానికి సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు యస్ వీరయ్య, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు హాజరగుచున్నారని, ఆగస్ట్ 31 న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ , మాజీ ఎమ్మెల్యే, సి పి యం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరైతారాన్ని చెప్పారు. ఆగస్ట్ 29 నుంచి 31 వరకు జరిగే పాదయాత్రలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కల్లూరి మల్లేశం పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(యం) మండల కమిటి సభ్యులు, మాజీ సర్పంచ్ భీమగాని రాములు, శాఖ కార్యదర్శి కాల్నే స్వామి,నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు









**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26 భువనగిరి:**

భువనగిరి పట్టణంలో జలీల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా భక్తి గీతాలు శాంతి సందేశాన్ని అందిస్తూ బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ జలీల్ పుర మసీదు నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా, కుమ్మరి వాడ,నల్గొండ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా నుండి జలీల్ పుర వరకు కొనసాగింది . ర్యాలీలో చిన్న పిల్లల తో సహా వృద్ధులు పాల్గొని నారే తక్ బీర్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన సభ ప్రాంగణంలో ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రహీం అడ్వకేట్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశాన్ని ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని అ నాడు మొహమ్మద్ ప్రవక్త చెప్పారని ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని వారు అన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరుడు పాటించాలని ప్రవక్త సన్మార్గంలో నడవాలని ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శమని అన్నారు. యువత వారి అడుగు జాడల్లో ప్రయాణి ంచాలని వారు కోరారు. ఈ రోజుల్లో మానవనియత విలువలు కనుమరుగు అయిాంది అని. మానవ విలువలను కాపాడి ప్రపంచ శాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి పోలీసులు ప్రతిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ రమేష్ ని మరియు ఇతర పోలీసు అధికారులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవీందర్, కౌన్సిలర్ బుర్హాన్, బట్టు రామ చంద్రయ్య, గౌరవాధ్యక్షుడు ముష్టక్ చౌదరి, ఉపాధ్య క్షుడు ముస్తఫా ఖాద్రి, షకీల్, కార్యదర్శి కాజం అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఇక్బాల్ అహ్మద్, గఫర్ చౌదరి, సాదిక్ అలీ, సలవుద్దీన్, అమీరుద్దీన్, కోశాధి కారి రహీముద్దీన్, ఉస్మాన్,షానూర్ బాబా, ఇంతి యాజ్, సుజావద్దీన్, ఫహీం, గౌస్, టూఫీక్, ఖాదర్, సైఫులహ్, అఫ్రోజ్, ఇల్యాస్,సమీర్, జలీల్, తదిత రులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ముగింపు







**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 26 భువనగిరి:**

పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరిలో ఆగస్టు 24 నుండి 26 వరకు నిర్వహించిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ మూడవ రోజు ఆగస్టు 26న క్లోజింగ్ సెరెమనీ అంగరంగ వైభవంగా నిర్వహిం చారు ఈ ముగింపు కార్యక్రమానికి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ వనగిరి ప్రిన్సిపాల్ ఎన్. చంద్ర మౌళి అధ్యక్షత వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన శిబిరంలో వివిధ కేంద్రీయ ద్యాలయాల నుంచి వచ్చిన స్కౌట్స్ ఉత్సాహంగా పాల్గొని, తృతీయ సోపాన్‌కు సంబంధించిన వివిధ నైపుణ్యాలు, కార్యకలాపాలు మరియు పరీక్షల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ శిబిరానికి క్యాంప్ లీడర్ (LOC) ఆర్. జగన్మోహన్ రావు, ALT(S) నాయకత్వం వహించారు. ఆయన మార్గ దర్శక త్వంలో శిబిర కార్యక్రమాలు క్రమశిక్షణతో, విజయ వంతంగా కొనసాగాయి. ఎగ్జామినర్లు, ఎస్కార్ట్ టీచర్లు, స్కౌట్ లీడర్లు మరియు ఇతర సిబ్బంది శిబిర నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమంలో వివిధ కేంద్రీయ విద్యాలయాల నుంచి పాల్గొన్న ప్రతి స్కౌట్ విద్యార్థికి ప్రిన్సిపాల్ ఎన్. చంద్ర మౌళి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులను అభినందిస్తూ, స్కౌటింగ్ ద్వారా క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, సమయ పాలన మరియు దేశసేవా దృక్పథం పెంపొం దుతా యని పేర్కొన్నారు. శిబిరం విజయవంతంగా నిర్వహిం చడంలో సహకరించిన క్యాంప్ లీడర్, ఎగ్జామినర్లు, ఎస్కార్ట్ టీచర్లు, స్కౌట్ మాస్టర్లు, పాల్గొన్న విద్యార్థులు మరియు పీఎం కేంద్రీయ విద్యాలయ భువనగిరి బోధన, బోధనేతర సిబ్బందిని ప్రిన్సిపాల్ ఎన్. చంద్ర మౌళి అభినందించారు. మూడు రోజులపాటు ఉత్సాహ భరిత మైన వాతావరణంలో జరిగిన ఈ తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ విద్యార్థుల్లో “Be Prepared -- Be Disciplined -- Be Useful -- Serve the Nation” అనే స్కౌట్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తూ విజయవంతంగా ముగిసింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143